




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం | 7 ఆగస్టు 2025 | పేజీలు 8


# బిజెపి మరింతగా బలపడాలి



### కార్యకర్తలను కలుసుకునేందుకే సారథ్యం సభ

### బాపట్లలో విజయవంతంగా బిజెపి శోభాయాత్ర

### సారథ్యం సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

బాపట్ల, మేజర్‌న్యూస్: శోభా యాత్రలో భాగంగా బాపట్ల సారథ్యం సభకు విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కు ఘన స్వాగతం పలికారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన కార్య కర్తలు బాపట్లకు విచ్చేసి సారథ్యం సభను పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. బుధవారం స్థానిక సాయిరాం గ్రాండ్ కన్వెన్షన్ హాలులో జరిగిన సమావేశంలో అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సారథ్యం సభలను నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా బాపట్ల జిల్లా కేంద్రంలో ఈ సభను నిర్వహిస్తున్నామని, భాజపా దేశంలో బలపడటానికి ప్రధాన కారణమైన కార్యకర్తలను కలుసుకోవడానికి సారథ్యం సభను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. బాపట్ల కేంద్రంగా ఉన్న రామానుజ కూటమి శాశ్వత సభ్యత్వం ఉందని, మా పూర్వీకులకు నాకు బాపట్లతో సంబంధం ఉందన్నారు. వ్యవసాయ కళాశాల కేంద్రంగా ఎందరో విద్యార్థులు తీర్చిదిద్దిన బాపట్ల, పురాతనమైన దేవాలయంగా ఉన్న భావనారాయణ స్వామి ఆలయం, గొప్ప స్వతంత్ర సమరయోధులు, ఎందరో మహానుభావులు ఉన్న బాపట్లలో సభ నిర్వహించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. బాపట్లలో అన్ని ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలా డుతుందన్నారు. బాపట్ల కేంద్రంగా భారతీయ జనతా పార్టీ బలోపేతం ఏ విధంగా ఉందో వెల్లడించారు. దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ప్రపంచంలో

మిగతా 8లో

### కొండపి నియోజకవర్గానికి

# సాగర్ జలాలు

### రైతులకు ఎంతో ప్రయోజనకరం

### సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : కొండపి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగర్ జలాలు కేటాయించినందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. దర్శి దగ్గర ఒంగోలు బ్రాంచ్ కెనాల్ నుంచి మూసి వాగులోకి వెలుగువారిపాలెం దగ్గర నుంచి 0.6 టిఎంసిల నీరు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఇది శుభ పరిణామం, అడిగిన వెంటనే కొండపి నియోజకవర్గానికి సాగర్ జలాలు కేటాయించినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. దీనివల్ల కొండపి, మార్కాపురం సంతనూతలపాడు, దర్శి, పొదిలి నియోజకవర్గాలలోని పలు గ్రామాల రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన కానుక అని వారి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మంత్రి స్వామి తెలియజేశారు.

### దర్శి అభివృద్ధికి

# కార్యాచరణ సిద్ధం

### కురిచేడు, దొనకొండ మండలాలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి

### అరవల్లిపాడులో తల్లికి వందనం సమస్య పరిష్కారం

### వీరాయపాలెంలో అభివృద్ధి పనులు చేపట్టాలి

### సీఎం చంద్రబాబు హామీల అమలుకు కలెక్టర్ అన్సారియాతో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దర్శి పర్యటన సందర్భంగా అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుకు కార్యా చరణ సిద్ధం చేసేందుకు దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో భేటీ అయ్యారు. ఒంగోలులోని కలెక్టర్ బంగ్లాలో బుధవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని సీఎం పర్యటన విజయవంతం చేసి నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని సీఎం చంద్ర బాబు ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాల హామీల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. దర్శి పట్టణం, దొనకొండ, కురిచేడు మండలాలకు తాగునీరు అందించే నెదర్లాండ్ స్కీం

మిగతా 8లో



# ఏలూరి సమక్షంలో భారీగా చేరికలు

### ఇద్దరు వైకాపా సర్పంచ్‌లు, ఒక కాపు నేత టిడిపిలోకి చేరిక

### చిమ్మిరిబండ గ్రామ సర్పంచ్ జంపని వీరయ్యతో పాటు 30 కుటుంబాలు చేరిక

### లక్కవరం సర్పంచ్ అట్లూరి జెస్సీబాబుతో పాటు 35 కుటుంబాలు చేరిక

### నాగరాజుపలికి చెందిన దాసం హనుమంతరావుతో పాటు 20 కుటుంబాలు చేరిక

### తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వం ప్రజలను ఆకర్షించడానికి ఇచ్చిన హామీలన్నీ మోసమేనని, చివరికి వైసీపీపై విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరూ మోసపోయారని పేర్కొన్నారని, ఆ పార్టీ కార్యకర్తల విశ్వాసం సైతం కోల్పోయిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వైసీపీ నేతల భారీగా టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాబోయే అన్ని ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. గత ఐదేళ్ల వైసిపి విధ్వంస అరాచక దౌర్జన్య పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు.వైసీపీ పాలనలో సొంత గ్రామాలను కూడా అభివృద్ధి చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికార పార్టీ పదవుల్లో ఉన్న నేతలకే ఈ స్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు.శక్తికి మించి కష్టపడిన కార్యకర్తలు, నాయకులను కూడా ఆ పార్టీ పట్టించుకోలేదని విమర్శించారు.టీడీపీ వైపు ఆకర్షితమవుతున్న వైసీపీ నేతలు, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు గౌరవం ఇస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ఎటువంటి లాభాపేక్ష లేకుండా వైసీపీ నేతలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని తెలిపారు.







ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నా మని, గ్రామాల సర్వతోముఖ అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు.అలాగే, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. "పార్టీల వివక్ష లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామన్నారు.అభివృద్ధే మా ఏకైక లక్ష్యం" అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**చిమ్మిరిబండ:** చిమ్మిరిబండ గ్రామ సర్పంచ్ జంపని వీరయ్యతో పాటు వల్లెపు మణి, కట్టా వీరాంజనేయులు, అంబటి వెంకటరావు, కట్టా శ్రీనివాసరావు, పల్లపు సాంబశివరావు, దుడ్డు జాంబయ్య, దుడ్డు యెహొషువ, కట్టా శ్రీనివాసరావు వెంకయ్య, బత్తుల శ్రీనివాసరావు, పఠాన్ ముక్తార్, షేక్ కరిముల్లా, షేక్ మస్తాన్వలి, దర్శి జయ బాబు, షేక్ హిమాంబసా,

మిగతా 8లో

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## శక్తి యాప్ రక్షణ కవచం: ఎస్సై శివకుమార్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మహిళల భద్రతకు శక్తి యాప్ ఒక రక్షణ కవచమని చందోలు ఎస్సై శివకుమార్ యాదవ్ అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి, రూరల్ సర్కిల్ సీఐ ఉత్తర్వుల మేరకు చందోలు ఎస్సై వెంకట శివకుమార్, బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం తో పిట్టలవానిపాలెం జూనియర్ కాలేజీ లో శక్తి యాప్ ను ఎలా ఉపయోగించాలో విద్యార్థినీలతో సంభాషించి శక్తి యాప్ ద్వారా విద్యార్థులచే శక్తి టెస్ట్ కాల్స్ చేసి చూపించి శక్తి యాప్ వినియోగం పై అవగాహన కల్పించారు. మహిళల భద్రతకు శక్తి యాప్ ఒక రక్షణ కవచమని తెలిపారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం కానిస్టేబుల్ నాయక్, పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం: ఇన్‌ఛార్జి జెసి గంగాధర్‌గౌడ్

సూర్య ప్రతినిధి బాపట్ల

తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్య తనిస్తూ రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్ అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఐసిడియస్, జిల్లా రెడ్ క్రాస్ సంయుక్తంగా తల్లిపాల వారోత్స వాల సందర్భంగా సామూహిక శ్రీమంత మహోత్స వాలను, శిశుగృహ చిన్నారులకు రెడ్ క్రాస్ చేయూత కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. తల్లి బిడ్డల సంక్షేమం ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రెడ్ క్రాస్ శ్రీమంత కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమని, చిన్నారుల కు చేయూత మంచి కార్యక్రమమని గంగాధర్ గౌడ్ అన్నారు జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి నారాయణ బట్టు సేవలను ప్రశంసించారు. ఆర్డివో గ్లోరియా గర్భిణులు సుఖ ప్రసవం కావాలని, మంచి ఆహారం తీసుకుంటూ వైద్య సలహా అందుకోవాలని తెలిపారు. ఐ సి డి యస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధా మాధవి స్త్రీ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం వేలరూపాయలను ఖర్చు చేస్తున్న గర్భిణులు వాటిని సద్వినియోగం చేసుకోకపోవడం, అవగాహన లేకుండా ఆరోగ్య సంరక్షణ పై నిర్లక్ష్యం మంచిది కాదని తెలిపారు. 25 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంత మహోత్సవము డిఆర్ఓ తో కలసి నిర్వహించి చిన్నారుల కేంద్రానికి వస్తువులు అందించారు. రెడ్ క్రాస్ అల్పాహారం ఏర్పాటు చేసి మహిళ లకు పంపిణీ చేశారు. ఐ సి డి యస్ ఉద్యోగులు, రెడ్ క్రాస్ సేవా బృందం పాల్గొన్నారు.



## చాయ్ పే చర్చలో భావదేవుని అంశం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ శోభాయాత్రలో భాగంగా బుధవారం బాపట్ల జిల్లాలో పర్యటించారు. బాపట్ల చిలురోడ్డు సెంటర్ అమృత టీ స్టాల్ లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు టీ దుకాణం పేరు పై యజమానురాలు అరుణ తో ముచ్చటించారు. నరేంద్ర మోడీ ఆశ య సాధనలో దుకాణానికి అమృత నామకరణం చేసినట్లు ఆమె తెలిపారు. వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాపట్ల వాస్తవ్యుడు ప్రముఖ న్యాయవాది విన్నకోట సత్యప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి రామానుజ కూటం అక్రమంగా తొలగింపు - అక్రమనిర్మాణం సమస్యను, భావనారాయణ స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు అవకతవకలు పాల్పడ్డారని వివరించారు.

## నాపై సతీష్ పోటీకి సిద్ధమేనా: మాడసాని బాలాజీ



బాపట్ల, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్నవారి పాలెం పంచాయితీలో ఓటు కల్పిం చుకొని నాపై పోటీ చేయడానికి సిద్ధమేనా అని దమ్మనవారిపాలెం గ్రామ రైతు మాడసాని బాలాజీ ఛాలెంజ్ చేశారు. రొయ్యల పరిశ్రమ పరిసర ప్రాంత గ్రామాల రైతులు మా గ్రామ సమీపంలో ఉన్న రొయ్యల పరిశ్రమల వ్యర్థాల వల్ల పొలాలు పండట్లేదని నీరు కలుషితం అవుతుందని కంపెనీ నుండి వచ్చే వాయువు వల్ల శ్వాస కోసం వ్యాధులు సంక్రమిస్తున్నాయని మా సమస్యకు పరిష్కారం చూపాలని సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్లో కలెక్టర్ కు విన్నవించుకున్నట్లు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ కమిటీ ద్వారా సమస్యను పరిష్కరి స్తామని తెలియజే శారు. కానీ ఇప్పటివరకు ఏ అధికారి మా గ్రామాల వైపు కన్నెత్తి చూడలేదని కనీసం చరవాణి ద్వారా సంప్రదించలేదని దమ్మన్న వారి పాలెం రైతు బాలాజీ అన్నారు. మా గ్రామ పెద్దతో నేను రాజకీయంగా ఎదగాలని పంచాయతీ అధ్యక్షుడిగా ఏకగ్రీవం చేయాలని అన్నమును కోరినట్లు లేదంటే రూ.15 లక్షలు ఇవ్వమని అడిగినట్లు దుష్ప్ర చారం చేస్తున్నారని. ఎన్నికలే పరిణామం అను కుంటే మా గ్రామంలో ఓటు కల్పించుకొని ఆ పరిశ్రమల యజమాని అన్నం సతీష్ ప్రభా కర్ నాపై పోటీ చేయడానికి సిద్ధమేనా అంటూ ఛాలె ంజ్ చేశారు. కలెక్టర్‌కు ఇచ్చిన అర్జీపై స్పందన వచ్చిందా అని సూర్యా ప్రతినిధి దమ్ము న్న వారి పాలెం రైతుతో ఫోన్లో సంప్రదించగా చరవాణి ద్వారా ఈ సమాచారం బాలాజీ తెలియజేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలానికి చెందిన ఆరుగురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స లు చేయించు కున్నారు.చికిత్స ల కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాల యానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కూచిపూడి గ్రామానికి చెందిన గట్టిపాటి నాగరాజకుమారి కి రూ 1,62,000 లు పెదపూ డి గ్రామానికి చెందినషేక్ ఫాతిమాబీ కి రూ 1,37,243 లు గోవాడ గ్రామానికి చెందినకుర్రా కోటేశ్వరరావు కు రూ 1,28,750 లు అమృతలూరు గ్రామానికి చెందినవెలువోలు మదనమోహనరావు కు రూ 81,662 లు బోరుగడ్డ జప మాల రాణి కి రూ 58,970 లు ఇంటూరు గ్రామానికి చెం దినతిరక్ష్మక రంగనాయకమ్మ కు రూ 64,258 లు మొత్తం రూ 6,32,883 లు మంజూరు చేసి ఉన్నారు. మం జూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి,వేమూరు నియోజక శాసనసభ్యులు ఆనంద బాబు బుధవారం అందించారు.



## డ్రగ్స్ అనే మహమ్మారిని తరిమివేయాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెం దాలంటే విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా ఉన్నత చదు వులు అభ్యసించి మీ సామర్థ్యాన్ని దేశం అభివృద్ధికి ఉపయోగించాలని నిజాం పట్నం ఎస్సై కె. తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. ఈగల్ సెల్ బాపట్ల వారి ఆధ్వర్యంలోఈగల్ ఐ జి పి. ఆర్కె .రవి కృష్ణ ఆదేశాల మేరకు బుధవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ వాడితే వచ్చే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వలన అది మీజీవితాలు నాశనం చేయడమే కాకుండా మీ కుటుంబాన్ని, సమాజాన్ని కి నష్టం కలిగి స్తుంది అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి కమిటీ సభ్యులకు శిక్షణ



బాపట్ల మేజర్ న్యూస్: బడిచదు వుకునోచు కోని15 ఏళ్లు దాటిన వయోజనులలో చదువు రాని వారికి చదవడం, రాయడం నేర్పించడంతో పాటు, ఆర్థిక అక్షరాశ్యత, డిజిటల్ అక్షరాస్య తలను నేర్పించడం కోసం వయోజన విద్యశాఖ అమలు జరుపు తున్న ఉల్లాస్ వయోజన అక్షరాస్యతా కార్యక్రమము రెండవ దశ ఉల్లాస్- అక్షర ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మండల స్థాయి కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశాల మేరకు బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్ర మం వయోజన విద్యా శాఖ ఉప సంచాలకులు కే. ఆంజనేయులు ప్రారం భించారు. అక్షరా శ్యతలో మన రాష్ట్రం దేశంలో ఉన్న చాలా రాష్ట్రాల కంటే వెనక బడి ఉన్నం దున 2029 సంవత్సరం నాటికి నూరు శాతం అక్షరాశ్యత సాధించాలని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ఇతర ప్రభుత్వ శాఖల సహకారంతో బాపట్ల జిల్లాలో ఈ కార్యక్రమం త్వరలో ప్రారం భం కానున్న సందర్భంగా ఈ శిక్షణా కార్యక్ర మం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిఆర్డిఏ, మెప్మా లలో ఉన్న స్వయం సహాయక బృందాల మహిళలు, ఉపాధి హామీ కూలీలలో ఉన్న చదువురాని వారిని గుర్తించి, వారికి చదువు చెప్పడానికి ప్రతి పది మందికి ఒక వాలంటీర్ టీచరు చొప్పున మొత్తం 85,558 మంది చదువురాని వారిని ఎంపిక చేసి, ఆ వివ రాలను అందించాలని సూచించారు. గుర్తించ బడిన టీచర్లకు మండల స్థాయి కమిటీలు వారి మండలాలలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఉంటుంది. శిక్షణా కార్యక్రమానికి మునిసిపల్ కమీషనర్లు, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఏపి ఎంలు, ఏపీవోలు, మెప్మా సీఎంలు, వయోజన విద్యా శాఖ పర్యవేక్ష కులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపి మోపిదేవి జన్మదిన వేడుకలు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మాజీ రాజ్యసభ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకుడు మోపిదేవి వెంకట రమణారావు జన్మదిన వేడుకలు సందర్భంగా బుధవారం ఆయన సోదరుడు ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు ఆధ్వ ర్యంలో నిజాం పట్నం నుండి బైకులు, కార్లు, పెద్ద సంఖ్యలో రేపల్లె తరలి వెళ్లారు. తమ నాయకుడికిని కలుసుకుని శు భాకాంక్షలు చెప్పినందుకు మంగళవారం నుండి నిజాం పట్నంలో సందడి వాతావరణం నెలకొంది గ్రామం అంతా పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో నిండిపోయింది. ఈ ర్యాలీలు నిజాం పట్నం నుండే కాకుండా మండలంలో ఉన్న 15 పంచాయి తీలో ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయ కులు, అభిమానులు, మధ్య ర్యాలీగా రేపల్లె తరలి వెళ్లారు. ఈ ర్యాలీలో మోపిదేవి యువసేన, పల్లవ సేన, ఎంపీటీసీ నాజర్ ఖాన్ మరియు యూత్ బృందం, వ్యాపారస్తులు, పాల్గొన్నారు.

## ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల విద్యాశాఖాధికారిగా కేసన కోటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. బుధవారం మండల రిసోర్స్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెరుకుపల్లి మండలం, కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కోటేశ్వరరావు స్థానిక మండల విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు స్థానిక మండల విద్యాశాఖ అదనపు బాధ్యతలు చూస్తున్న చెరుకుపల్లి మండల విద్యాశాఖాధికారి పి. లాజరు తిరిగి అదే స్థానమైన చెరుకుపల్లిలో ఎంఈఓగా కొనసాగుతారు. నూతనంగా ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, నగరం మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం, సోషలిజం, బాలకృష్ణ, కోటేశ్వరరావు, శేషుబాబు, రాంబాబు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీరు, విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చూడాలి

## మున్సిపల్ కమిషనర్ పిల్లి కృష్ణమోహన్‌రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో మౌలిక వసతులైన నీరు, విధ్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి మునిసిపల్ కార్యాలయంలో విద్యుత్, ఇంజనీరింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వార్డుల్లో నీటి సరఫరా లైన్ లను పరిశీలించి లీకేజీలు లేకుండా నీరు కలుషితం కాకుండా నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎమినిటి సెక్రెటరీలదేనని తెలిపారు. పట్టణంలో వీధి దీపాల నిర్వహణ గురించి లైన్మెన్లు, ఎనర్జీ సెక్రెటరీల ద్వారా తెలుసుకున్నారు. వివిధ సమస్యల కోసం వచ్చిన ప్రజలకు మునిసిపల్, సచివాలయాల సిబ్బంది జవాబుదారీతనంగా పనిచేయాలన్నారు. ప్రజల నుండి పిర్యాదులు వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం వయోజనుల్లో నిరక్ష్యరాస్యులను గుర్తించి త్వరతగతిన సర్వే పూర్తి చేయాలని మెప్మా సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నూరుశాతం అక్ష్యరాస్యత సాధించాలని అక్ష్యర – ఆంధ్ర – ఉల్లాస్ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. నిరక్ష్యరాస్యులైన స్వయం సహాయక మహిళా సంఘాలలోని మహిళలకు ఆర్థిక, సామాజిక డిజిటల్ అక్ష్యరాస్యతపై తరగతులు నిర్వహించడం జరుగుతున్నారు. ఈ సమావేశాలలలో అసిస్టెంట్ ఇంజనీర్లు మాధవరావు, కోటేశ్వరరావు, లైన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సూపర్ వైజర్ గాయం వెంకటరెడ్డి, మెప్మా సిఎంఎం ఎలీషా, మునిసిపల్ సిబ్బంది వెంకటేష్, శ్రీనివాసులు, సచివాలయ ఎమినిటి, ఎనర్జీ సెక్రెటరీలు, ఇంజనీరింగ్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్య వంతులుగా ఉంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని 2వ వార్డులోని శివనగర్ కాలనీలో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యు, అతిసారపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వర్షాలకు ప్రధాన కాలువల్లో కొండల నుంచి వచ్చే నీటికి వ్యర్థాలు అడ్డు పడకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ కార్మికులకు సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి నుంచి క్లాప్ వాహనాల ద్వారా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం శానిటరీ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చుండూరు ఘటన.. దళిత జాతికి ఒక చీకటి రోజు




చీరాల, మేజర్‌న్యూస్: ఎనిమిది మంది దళితులు క్రూరంగా చంపబడిన చుండూరు ఘటన దళిత జాతికి ఒక చీకటి రోజు వంటిదని దళిత బహుజన పార్టీ జిల్లాఅధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. చీరాల గడియారస్తంభం సెంటర్లో చుండూరు అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ కారంచేడు, చుండూరు కులంకారం, ఆదిపత్యం కోసం దళితులపై అత్యంత ఘోరంగా జరిగిన దాడి ఘటనలు యావత్ ప్రపంచాన్ని కలిసి వేశాయన్నారు. కాలం మారుతున్నప్పటికీ ఆధునిక యుగములో కూడా దళిత జాతిపై దాడులు నేటికీ జరుగుతుండడం అత్యంత బాధాకరమన్నారు. దేశంలో అగ్ర భాగంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు జరుపు తున్న దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాల్సిన అవసరం కచ్చితంగా ఉందన్నారు. కార్యక్రమంలో వెంకటచలపతి, కుమార్, దేవసహాయం, సుబ్బయ్య, సామేలు పాల్గొన్నారు.

## తల్లిముర్రుపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్య దివ్యఔషధం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు సంపూర్ణ ఆరోగ్యానికి దివ్యఔషధం అని ఐసీడీఎస్ సూపరవైజర్ దేవకృపా వరం అన్నారు. బుధవారం మండలంలోని పెద రాజు పాలెం అంగన్వాడీ కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సూపర వైజర్ కృపావరం, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, స్థానికులు పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా ప్రభుత్వం

### – రాయితీ విత్తనాలు పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని వారికి అవసరమైన అన్ని మద్దతులు అందించడమే ప్రభుత్వం ధ్యేయం అని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని పడమరకట్టకిందపల్లె గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలంబడి పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని రాయితీ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, వగ్గంపల్లి సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, చల్లా శివ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయానికి ఇన్వెర్టర్ బహుకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి గెలాక్సీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ కొండవీటి ఏడుకొండలు తన సొంత నిధులతో తహసిల్దార్ కార్యాలయానికి ఎమ్మార్వో ఆర్ బ్రహ్మయ్యకు ఇన్వర్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ చీమకుర్తి గెలాక్సీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధ్యక్షులు కొండవీటి ఏడుకొండలు, సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి గెలాక్సీ లయన్స్ క్లబ్ కొండవీటి ఏడుకొండలు, సెక్రటరీ బి.ఆంజనేయులు, ట్రెజరర్ ఆలపాటి నరసింహారావు, ఎం.ప్రసాదు, ఎం. వెంకటేశ్వర్లు కె. గంగాధర్, బి. శ్రీనివాస్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.




గిద్దలూరు పురపాలక సంఘము

NOTICE INVITING THE QUOTATIONS

ఆర్.ఓ.సి. నెం. 343/2025/ఈ1 తేది : 06-08-2025

గిద్దలూరు పురపాలక సంఘంనకు నూతనము కార్యాలయ భవనము ఏర్పాటు చేయుటకు సమగ్ర పాజెక్టు నివేదిక (డీ.పీ.ఆర్) రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు నూతనము కార్యాలయము ఏర్పాటు చేయుటకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులో పొందుపరిచిన ఆసక్తిగల కన్సల్టెంట్ సంస్థలను ఆహ్వానించి అసైన్‌మెంట్ చేపట్టాలని నిర్ణయించారు. ఆసక్తిగల సంస్థలు ఈ కార్యాలయం నుంచి 08-08-2025 నుండి 18-08-2025 మధ్య రూ. 2000/- చెల్లించి మునిసిపల్ కమిషనర్‌కు అనుకూలంగా నగదు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో బిడ్ పత్రాలను పొందవచ్చు. అర్హతగల కన్సల్టెన్సీలు 18-08-2025 నాడు లేదా అంతకు ముందు మధ్యాహ్నం 1:00 గంటలలోగా సీల్డ్ కవర్‌లో ప్రతిపాదనలను సమర్పించవచ్చు. సదరు కౌన్సిల్, గిద్దలూరు పురపాలక సంఘం వారు ఎటువంటి కారణాలు పేర్కొనకుండా ఏదైనా లేదా అన్నింటిని ఆమోదించే లేదా తిరస్కరించే హక్కులను రిజర్వు చేసింది.

**షరతులు** : 1) అనుభవం, టెక్నికల్ పర్సన్స్, ఆఫర్ రేట్ ఆధారంగా కన్సల్టెంట్ ఎంపిక. 2) క్రన్సల్టెంట్ సంస్థకు 10 సంవత్సరాల అనుభవం ఉండాలి. 3) కన్సల్టెంట్ వారి అర్హతలు మరియు అనుభవం ఉన్న సాంకేతిక వ్యక్తుల జాబితాను సమర్పించాలి. 4) కన్సల్టెంట్ సంస్థ పాన్ మరియు జి.ఎస్.టి. మరియు తాజా ఆదాయపు పన్ను రిటర్న్ అక్నాలెడ్జ్‌మెంట్ కాఫీని సమర్పించాలి. 5) కన్సల్టెంట సంస్థ విధిగా ఐ.ఎస్.ఓ. సర్టిఫికేట్ కాపీని సమర్పించాలి. 6) బిడ్డర్‌కు గత రెండు ఆర్థిక సంవత్సరాలకు రూ. 2.00 కోట్లకు తగ్గకుండా పనుల విలువకు కన్సల్టెన్సీ సర్వీస్ ఛార్జీలు ఉండాలి. 7) కన్సల్టెంట్ సంస్థ చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా సంతకం చేయబడ్డ కాపీ టర్నోవర్ సర్టిఫికేట్‌ని సమర్పించాలి.

కమీషనరు
గిద్దలూరు పురపాలక సంఘము

గిద్దలూరు పురపాలక సంఘము

NOTICE INVITING THE QUOTATIONS

ఆర్.ఓ.సి. నెం. 343/2025/ఈ1 తేది : 06-08-2025

గిద్దలూరు పురపాలక సంఘం పరిధిలోని అభివృద్ధిలో భాగముగా 1వ వార్డ్ నుండి 20వ వార్డ్‌ల నందు రోడ్స్ మరియు డ్రైయిన్స్ నిర్మించుటకు సమగ్ర పాజెక్టు నివేదిక (డీ.పీ.ఆర్) రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు పరిధిలోని అభివృద్ధిలో భాగముగా 1వ వార్డ్ నుండి 20వ వార్డ్‌ల నందు రోడ్స్ మరియు డ్రైయిన్స్ నిర్మించుటకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులో పొందుపరిచిన ఆసక్తిగల కన్సల్టెంట్ సంస్థలను ఆహ్వానించి అసైన్‌మెంట్ చేపట్టాలని నిర్ణయించారు. ఆసక్తిగల సంస్థలు ఈ కార్యాలయం నుంచి 08-08-2025 నుండి 18-08-2025 మధ్య రూ. 2000/- చెల్లించి మునిసిపల్ కమిషనర్‌కు అనుకూలంగా నగదు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో బిడ్ పత్రాలను పొందవచ్చు. అర్హతగల కన్సల్టెన్సీలు 18-08-2025 నాడు లేదా అంతకు ముందు మధ్యాహ్నం 1:00 గంటలలోగా సీల్డ్ కవర్‌లో ప్రతిపాదనలను సమర్పించవచ్చు. సదరు కౌన్సిల్, గిద్దలూరు పురపాలక సంఘం వారు ఎటువంటి కారణాలు పేర్కొనకుండా ఏదైనా లేదా అన్నింటిని ఆమోదించే లేదా తిరస్కరించే హక్కులను రిజర్వు చేసింది.

**షరతులు** : 1) అనుభవం, టెక్నికల్ పర్సన్స్, ఆఫర్ రేట్ ఆధారంగా కన్సల్టెంట్ ఎంపిక. 2) క్రన్సల్టెంట్ సంస్థకు 10 సంవత్సరాల అనుభవం ఉండాలి. 3) కన్సల్టెంట్ వారి అర్హతలు మరియు అనుభవం ఉన్న సాంకేతిక వ్యక్తుల జాబితాను సమర్పించాలి. 4) కన్సల్టెంట్ సంస్థ పాన్ మరియు జి.ఎస్.టి. మరియు తాజా ఆదాయపు పన్ను రిటర్న్ అక్నాలెడ్జ్‌మెంట్ కాఫీని సమర్పించాలి. 5)కన్సల్టెంట్ సంస్థ విధిగా ఐ.ఎస్.ఓ. సర్టిఫికేట్ కాపీని సమర్పించాలి. 6) బిడ్డర్‌కు గత రెండు ఆర్థిక సంవత్సరాలకు రూ. 2.00 కోట్లకు తగ్గకుండా పనుల విలువకు కన్సల్టెన్సీ సర్వీస్ ఛార్జీలు ఉండాలి. 7) కన్సల్టెంట్ సంస్థ చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా సంతకం చేయబడ్డ కాపీ టర్నోవర్ సర్టిఫికేట్‌ని సమర్పించాలి.

కమీషనరు
గిద్దలూరు పురపాలక సంఘము

గిద్దలూరు పురపాలక సంఘము

NOTICE INVITING THE QUOTATIONS

ఆర్.ఓ.సి. నెం. 343/2025/ఈ1 తేది : 06-08-2025

గిద్దలూరు పురపాలక సంఘం పరిదిలోని కాశినాయన కుంట ప్రాంతమును ఆహ్లాదకరముగా సుందరికరణ మరియు అభివృద్ధి ఏర్పాటు చేయుటకు సమగ్ర పాజెక్టు నివేదిక (డీ.పీ.ఆర్) రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ మేరకు గిద్దలూరు పురపాలక సంఘం పరిధిలోని కాశీనాయన కుంట ప్రాంతమును ఆహ్లాదకరముగా సుందరికరణ మరియు అభివృద్ధి ఏర్పాటు చేయుటకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులో పొందుపరిచిన ఆసక్తిగల కన్సల్టెంట్ సంస్థలను ఆహ్వానించి అసైన్‌మెంట్ చేపట్టాలని నిర్ణయించారు. ఆసక్తిగల సంస్థలు ఈ కార్యాలయం నుంచి 08-08-2025 నుండి 18-08-2025 మధ్య రూ. 2000/- చెల్లించి మునిసిపల్ కమిషనర్‌కు అనుకూలంగా నగదు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో బిడ్ పత్రాలను పొందవచ్చు. అర్హతగల కన్సల్టెన్సీలు 18-08-2025 నాడు లేదా అంతకు ముందు మధ్యాహ్నం 1:00 గంటలలోగా సీల్డ్ కవర్‌లో ప్రతిపాదనలను సమర్పించవచ్చు. సదరు కౌన్సిల్, గిద్దలూరు పురపాలక సంఘం వారు ఎటువంటి కారణాలు పేర్కొనకుండా ఏదైనా లేదా అన్నింటిని ఆమోదించే లేదా తిరస్కరించే హక్కులను రిజర్వు చేసింది.

షరతులు : 1) అనుభవం, టెక్నికల్ పర్సన్స్, ఆఫర్ రేట్ ఆధారంగా కన్సల్టెంట్ ఎంపిక. 2) క్రన్సల్టెంట్ సంస్థకు 10 సంవత్సరాల అనుభవం ఉండాలి. 3) కన్సల్టెంట్ వారి అర్హతలు మరియు అనుభవం ఉన్న సాంకేతిక వ్యక్తుల జాబితాను సమర్పించాలి. 4) కన్సల్టెంట్ సంస్థ పాన్ మరియు జి.ఎస్.టి. మరియు తాజా ఆదాయపు పన్ను రిటర్న్ అక్నాలెడ్జ్‌మెంట్ కాఫీని సమర్పించాలి. 5) కన్సల్టెంట సంస్థ విధిగా ఐ.ఎస్.ఓ. సర్టిఫికేట్ కాపీని సమర్పించాలి. 6) బిడ్డర్‌కు గత రెండు ఆర్థిక సంవత్సరాలకు రూ. 2.00 కోట్లకు తగ్గకుండా పనుల విలువకు కన్సల్టెన్సీ సర్వీస్ ఛార్జీలు ఉండాలి. 7) కన్సల్టెంట్ సంస్థ చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా సంతకం చేయబడ్డ కాపీ టర్నోవర్ సర్టిఫికేట్‌ని సమర్పించాలి.

కమీషనరు
గిద్దలూరు పురపాలక సంఘము

సూర్య www.suryaa.com





## శ్రీపోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చిన్న గంజాం మండలం మున్నంవారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయం నందు శ్రావణ మాసం మంగళవారం సందర్భంగా ఉభయదాతలు మున్నం గంగిరెడ్డి ధర్మపత్ని తిరపతమ్మ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఒరుగంటి సుబ్బారెడ్డి అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం మున్నం లక్ష్మణ్ రెడ్డి, గురు స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ పూజాకార్యక్రమంలో గురు స్వాములు ఉప్పుగుండూరు సుబ్బా రావు, ములగాని నరసింహారెడ్డి, నాగార్జునరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# సముద్రపు సాగుతో మత్స్యకారులకు జీవనోపాధి

- సముద్రపు సాగు ద్వారా రైతులకు కొత్త ఆదాయ
- కప్పఫికస్‌తో స్థానిక ప్రజలకు ఉపాధి
- పెద్దగంజాంలో సముద్రపు సాగును పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి





చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పెద్దగంజాం సముద్ర తీరప్రాంతాల్లో కప్పఫికస్ అల్వారెజి అనే సముద్రపు సాగుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయని, దీని ద్వారా స్థానిక మత్స్యకారులకు, రైతులకు కొత్త ఆదాయ వనరులు ఏర్పడతాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతంలో సముద్రపు ఫార్మింగ్ కప్పఫికస్ అల్వారెజి పంటను ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. ఈ సందర్భంగా పంట సాగు విత్తనోత్పత్తి, మార్కెటింగ్, ప్రాసెసింగ్ తదితర అంశాలపై స్థానిక రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తీరప్రాంతాలలో సివిడ్ సాగు స్వల్ప వ్యయంతో పర్యావరణానికి హాని లేకుండా చేపల వేటపై ఆధారపడిన జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై రాఫ్ట్, పైపులు ఎదురు కర్రలు ట్యూబ్ లైన్ అందించేలా చొరవ చూపాలన్నారు. కప్పఫికస్ అల్వారెజి అనేది ఒక రకమైన ఎరుపు సముద్రపు తారు మొక్క అన్నారు. ఇది ముఖ్యంగా కరేజీనన్ అనే ఔషధ, ఆహార పరిశ్రమలలో విస్తృతంగా ఉపయోగించే పదార్థాన్ని ఉత్పత్తి చేయడంలో ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దీనికి విపరీతమైన డిమాండ్ ఉన్నదని, మన తీరప్రాంతాలలో దీని సాగు కోసం అవసరమైన పర్యావరణం, అవకాశాలు ఉన్నాయన్నారు. మత్స్యకారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర సముద్ర పరిశోధనా సంస్థల సహకారంతో, నియోజకవర్గంలోని తీరప్రాంతాలలో ఈ సాగును ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆజాద్, ఇంకొల్లు మండలం అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, నాయకులు అనోసి సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణ, కోటయ్య, యార్లగడ్డ లక్ష్మీ, సత్యనారాయణ, రైతు వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేలాదిమంది భక్తులు మధ్య బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ శిఖర కలశాలకు మహా కుంభాభిషేకం వేదపండితులు రావినూతల రమేష్ శర్మ బ్రహ్మాంత్వమున వైభవంగా నిర్వహించారు. సీతారాములు కళ్యాణం అశేష జనావళి మధ్య కన్నులపండువగా జరిగింది.దేవస్థానం కమిటీ నిర్వాహకులు కుందురు తిరుపతి రెడ్డి, శారద దంపతులు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టరు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మాజీమంత్రి ముక్కు కాశి రెడ్డి, ఆదిలక్ష్మమ్మ దంపతులు పూజలు నిర్వహించగా వారిని దేవస్థానం కమిటీ నిర్వాహకులు కుందురు తిరుపతి రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సత్రాల సముదాయం జాతీయ ఛైర్మన్, జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సాయిబాబా దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, రాచపూడి వెంకటేశ్వర్లు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శీలంవారిపల్లెలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర పరిపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు గురించి టిడిపి అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి నాయకుడు పిడుగుబాబురావు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీ పరిధిలో శీలంవారిపల్లెలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత జరిగిన అభివృద్ధి అమలుచేసిన సంక్షేమ పథకాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు గురించి ముద్రించిన కరపత్రాలు అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవినీతి రహిత పారదర్శకపాలన అందిస్తూ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుచేసి ప్రజా ప్రభుత్వంగా విశ్వసనీయతకు నిదర్శనంగా పరిపాలన అందిస్తున్నట్లు ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ కూటమి ప్రభుత్వంతో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, పి.బాబురావు, సొసైటీ ఛైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు యన్.సి.మాలకొండయ్య, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఏ.రామ కృష్ణంరాజు, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), పోకల మాల్యాద్రి, వెంకటకొండయ్య, బి.వెంకటరామయ్య, షేక్ రజాక్, శేఖర్, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## 13వ రోజు శ్రీ కంచి కామాక్షమ్మ శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 13వ రోజు బుధవారం తమ్మన లక్ష్మీనారాయణ-ధనలక్ష్మి దీప దంపతుల గృహంలోను క్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ గావించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ కామాక్షి దేవి ఐదు రూపాలలో కొలువై ఉన్నది. గాయత్రి మండపంలో ఉన్న దేవి మూల దేవతగా,నాలుగు గోడలు నాలుగు వేదాలు గా 24 స్తంభాలు గాయత్రి మంత్రంగా 24 అక్షరాలుగా భావిస్తారనీ అరుణ కుమారి అన్నారు. తపో కామాక్షి,స్వర్ణ కామాక్షి,అంజనా కామాక్షి,ఉత్సవ కామాక్షి అని నాలుగు రూపాలలో కొలువై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు గృహలక్ష్మి,మద్దుల నలిని,టి వాణి బి హేమ పద్మ,దరిశి శశికళ, బూర్లె ధనలక్ష్మి, తిరువీధుల ఉదయ భాస్కరి, ఎం ధనలక్ష్మి,బి శ్రీలక్ష్మి, ఎందురి సూర్యప్రభ కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు ఉన్నతస్థాయిలో రాణించాలి





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉన్నతవిద్యతో సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని విద్యార్థినులు కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి అన్నారు. బుధవారం మండలంలోని శీలంవారిపల్లె వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం ప్రెషర్స్ డే వేడుకల్లో కదిరి పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు సమకూర్చి అవసరమైన సహకారం అందిస్తామని అదేవిధంగా పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని బాలికల వసతి గృహంలో అన్నివసతులు ఉన్నట్లు సమస్యలను తమదృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తామని విద్యార్థినులు బాగాచదువుకుని పాఠశాలకు హాస్టల్ సిబ్బందికి గ్రామానికి మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చి ఉన్నతస్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారధి, హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థినులు, పాల్గొన్నారు.

## నేతన్నలకు ఉచిత విద్యుత్తు అభినందనీయం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతనాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సంధించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు మాచర్ల నాగరాజు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7 నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చేయనున్న కుటమీ ప్రభుత్వానికి ఐలవరం, అద్దేపల్లి గ్రామాల నేతన్నల కుటుంబాల్లో వెలుగులు విరబూస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు దీపాల శివ ప్రసాదు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ అర్జీల విషయంలో నిర్లక్ష్యం వీడాలి

**నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలి**

**రెవెన్యూ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్**

**అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రీవెన్స్ అర్జీల ఆడిట్ విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. గ్రీవెన్స్ అర్జీలు పరిష్కారమవుతున్న తీరుతో పాటు పౌరసరఫరాలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆమె సమీక్షించారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి సైతం ఈ కార్యక్రమంపై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆడిట్‌లో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల విషయంలో పెండింగ్ ఉండకూడదన్నారు. అర్హులైన పేదలకు పంపిణీ చేసేందుకు ఇళ్ల స్థలాల గుర్తింపు, పట్టాదారు పాస్ పుస్తకాలముద్రణలో పురోగతి, జాయింట్ ఎల్.పీ.ఎం కేసుల పరిష్కారంలో పురగతి పైనా కలెక్టర్ ఆరా తీశారు. పేదలకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే గుర్తించిన ప్లాట్‌లలో ఖాళీలు, సాంకేతిక ఇబ్బందులపైనా అధికారులతో ఆమె చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, డీఎస్ఓ పద్మశ్రీ, పౌరసరఫరాలసంస్థ జిల్లామేనేజర్ వరలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలనాధికారి రవి, గ్రీవెన్స్ ఆడిట్ బృంద సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# మత్తులో వాహనం నడిపితే జైలుకే

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి 50 రోజులు జైలుశిక్ష, జరిమానా**

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలి: జిల్లా ఎస్పీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. జిల్లావ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలను నడిపే వారి మీద ప్రత్యేక 'డ్రంక్ అండ్ డ్రైవ్' డ్రైవ్ నిర్వహించి పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా, బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నారు. టెస్ట్‌లలో పట్టుబడినవారిని న్యాయస్థానాల ముందు హాజరుపరిచి, వారికి జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే, కేసులు నమోదు చేసి, డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేస్తున్నామ న్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహిస్తు న్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వారి తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డుప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలు పాటించి, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. రాచర్ల మండలంలో మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపిన ఒక వ్యక్తికి గిద్దలూరు కోర్టు బుధవారం 50రోజుల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో భాగంగా మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తిని గుర్తించి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి భరత్ చంద్ర విచారణ అనంతరం నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధించారు.



# ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'

ఒంగోలు, మేజర్‌న్యూస్: 'రండిటీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఒంగోలులోని ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలు వాటి పరిష్కారం అనే అంశంపై చర్చ సాగింది. సంఘ నాయకులు ఈధర శ్రీనివాసరావు, చంచారావుల ఆధ్వర్యంలో జరిగింది. ఇదే సర్కిల్‌కు చెందినటువంటి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి వర కుమార్, ట్రెజరర్ రంగారెడ్డి మహిళా విభాగం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఛాంపియన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని శర్మ కళాశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ ఛాంపియన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైయ్యింది. విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ నేతృత్వంలో జరిగింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడలపట్ల మక్కువతో ఉన్నారని, జిల్లా స్థాయి ప్రపంచ స్థాయి నుంచి క్రికెట్ ఆడే విధంగా క్రీడాకారులను తీర్చిదిద్దాలని విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ అన్నారు. మొత్తం 40 టీంలు వచ్చాయని, అందులో ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య, సరస్వతి, నారాయణ, హర్షిని, రైజ్, ఎన్ఆర్ఐ, ఎస్ఎస్ఎన్ ఇతర జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సంలో బరిగల సూర్య, ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, సూపర్ మధు, లిస్ట్ ఆఫ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగాళ్మా పరమేశ్వరిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరులో అంగాళ్మా పరమేశ్వరిదేవి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహాగణపతి పూజ, పుణ్యాహవాచనా, శ్రీచక్ర నవార్చన, రాత్రికి గణపతి హెూమం, యోగినీ దేవతల హెూమం, సప్త మాతృక హెూమం, తదితర పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. దేవాలయ నిర్వాహకులు గౌతమ్ చంద్ ఈ కార్యక్రమాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నెల ఎనిమిదో తేదీరాత్రి వరకు అమ్మవారికి ప్రత్యేకపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని భక్తులు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని కృపకు పాత్రులు కాగలరని దేవాలయ నిర్వాహకులు టి.గౌతం చందు తెలిపారు.

# చుండూరు మృతవీరులకు ఘన నివాళి

**- చప్పిడి రవిశంకర్ -**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో చుండూరు మృతవీరులకు ఘన నివాళులర్పించారు. నగరంలోని అంబేద్కర్ ఆవరణలో బుధవారం 34వ సంస్మరణ సందర్భంగా కొవ్వొత్తులతో నివాళులర్పించి రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి రవిశంకర్ మాట్లాడారు. 34 సంవత్సరాల క్రితం జరిగిన చుండూరు మారణ హెూమం చేసిన దోషులకు ఇప్పటి వరకు శిక్షలు పడలేదని, చుండూరు దోషులకు శిక్షలు పడే వరకు పోరాటాలు చేస్తూ ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సంఘం నాయకులు పేముల యోహాను, కే ఏసుదాసు, వో అబ్రాహాం, జయకుమార్, రమేష్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.




# కరేడు ఉప్పరపాలెం గ్రామాలను సందర్శించిన కలెక్టర్ ఆనంద్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు, ఉప్పరపాలెం గ్రామాలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం సందర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటుకు కరేడు ప్రాంతంలో 4832 ఎకరాల భూమిని కేటాయించిందని, కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడారు. కొంతమంది యువత తమ విద్యాభ్యాసం గురించి కలెక్టర్‌కు విన్నవించారు. డిగ్రీ, బిఈడి వంటి కోర్సులు చదివిన తమకు సోలార్ కంపెనీలో ఉద్యోగాలు చేసే అవకాశం ఉండకపోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతం సోలార్ కంపెనీఇక్కడ ఏర్పాటవుతోందని, కొన్ని వేల ఉద్యోగ అవకాశాలు ఉన్నయని మీ అర్హతలకు తగిన ఉద్యోగా అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారికి ఒక ప్యాకేజీ నిండని 18 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు తల్లిదండ్రులతో కలిసి ఉంటారని కలెక్టర్ తెలిపారు. తమ గృహాలకు నష్టపరిహారం ఇస్తారా అని అడిగారు. కలెక్టర్ మాట్లాడుతూ మీరు కోరుకున్నచోట ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అంతేకాక పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఇక్కడ నిర్మిస్తుంది ఒక ప్రైవేట్ కంపెనీ అని, ఆ కంపెనీ తమ నైపుణ్యం ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగాలు ఇప్పించలేదని గ్రామస్తులకు చెప్పారు.




## 'అన్నదాత సుఖీభవ' డబ్బులు పడని రైతులు సిబ్బందిని సంప్రదించాలి

**– మండల వ్యవసాయ అధికారి పి.వెంకటరావు –**


నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కనపర్తి గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులచే పొలంపిలుస్తుంది కార్యక్రమన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి పి. వెంకటరావు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు వేసిన పంటను ఇ- పంటలో నమోదు చేసుకోవాలి అన్ని తెలియజేసారు. అన్నదాత సుఖీభవ లో అర్హత ఉండి డబ్బులు పడని వారు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలి అని తెలియజేసారు. స్వంత పొలం లేకుండా పూర్తి కౌలు చేసుకుంటున్న అన్ని కులాల (ఓసీ,ఎస్.సి,ఎస్టీ,బీసీ) రైతుకు కౌలు రైతు కార్డు ఉంటే సెప్టెంబర్‌లో అన్నదాత సుఖీభవ ఇస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు కేంద్ర సిబ్బంది, రైతులు హాజరు అయ్యారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినీలకు అవగాహన: ఎస్ఐ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : విద్యార్థినిలకు గుడ్ మరియు బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, హెల్మెట్ పై నాగులుప్పలపాడు ఎస్సై రజియా సుల్తానా అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిదిలోని బి.నిడమానూరు గ్రామంలో పర్యటించిన ఎస్సై స్థానిక జడ్పీ హైస్కూల్ చదువుతున్న విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, హెల్మెట్ పై కూడా అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. ఫోన్లో అనవసరమైన తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ – 100/112కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు కానిస్టేబుల్ పి. రాఘవేంద్ర, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్ న్యూస్:పులివెందుల జెడ్పిటీసీ ఉప ఎన్నిక ముంగిట ఓటమి భయంతో బరితెగించి నల్లగొండువారిపల్లెలో బీసీ నేత,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్ఆర్‌సీపీ నేత వేల్పుల రాముతో పాటు పలువురు పార్టీ నాయకుల మీద టీడీపీ వారు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మని జంకె వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఓడిపోతారనే భయంతో మా నాయకుల మీద దాడి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ప్రజలకు ఏమి చేయాలి, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచన పక్కన పెట్టి రెడ్ బుక్ పాలన నడిపిస్తున్నారు కూటమి ప్రభుత్వంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ పై దాడికి దిగడం దారు ణమని, ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేరా? అని ఆయన ప్రశ్నించారు.వాహనాలు ధ్వంసం చేసి,పెట్రోల్ పోసి నిప్పంటి స్తామంటూ అరాచకం సృష్టించారంటూ ఆయన మండిపడ్డారు.పులివెందుల లో శాంతి భద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ళు జైలు, జరిమానా

**శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికార, సిబ్బందికి ఎస్పీ అభినందనలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోక్సో కేసులో నిందితుడు శిక్షింపబడుటలో కీలకంగా వ్యవరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. వివరాల్లోకి వెళితే గిద్దలూరు మండలానికి చెందిన ఒక మైనర్ బాలిక కడప జిల్లా కలసపాడు గ్రామంలోని ఓ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్న మైనర్ బాలికను అదే పాఠశాలలో పనిచేసే కంప్యూటర్ టీచర్ కడప జిల్లా, కలసపాడు మండలం, ఎగువరామపురం గ్రామానికి చెందిన బొమ్ము పెద్ద వీరయ్య ప్రస్తుత వయస్సు (33) అనే వ్యక్తి ఏడవ తరగతి నుంచే వేధించేవాడు. 10వ తరగతికి పరీక్షలకు ముందు ల్యాబ్‌లో అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక తన తల్లికి చెప్పింది. ఆమె స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా వేధింపులు ఆగలేదు. బాలిక ఇంటర్ చదవడానికి తిరుపతికి వెళ్లిన తర్వాత 2018 దసరా సెలవుల్లో గిద్దలూరు మండలంలోని తన ఇంటికి వచ్చిన సమయంలో వీరయ్య తన నగ్న ఫొటోలతో సోషల్ మీడియాలో పెడతానని బెదిరించి డబ్బు, బంగారం డిమాండ్ చేశాడు. బాధితురాలు డబ్బులు, బంగారం తీసుకొని వెళ్లి ఫొటోస్ గురించి అడుగగా అవి మరొక ప్రదేశంలో ఉన్నవి తీసివేయిస్తాను రమ్మని బండి ఎక్కించుకొని, బాలికను బలవంతంగా తెలంగాణ రాష్ట్రంలోని కాచిగూడకు తీసుకెళ్లి లాడ్జీలో శారీరకంగా కలిశాడు. తర్వాత అక్కడే ఓ ఇంటిని అద్దెకు తీసుకుని శారీరకంగా కలిసినట్లు ఈ ఘటనపై బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో గిద్దలూరు పోలీసులు కేసు నమోదు చేసి, అప్పటి మార్కాపురం డీఎస్పీ జి.నాగేశ్వర రెడ్డి, దర్శి డిఎస్పీ కె.ప్రకాష్ రావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. అనంతరం పోలీసులు సమయాను సారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాస రావు ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాధారాలతో నిందితుడికి శిక్ష పడేలా చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లైంగిక వేధింపులు, అత్యాచారాలకు పాల్పడే వ్యక్తులకు ఇటువంటి తీర్పులు గుణపాఠంగా నిలవాలన్నారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన అప్పటి మార్కాపురం డిఎస్పీ జి.నాగేశ్వర రెడ్డి, దర్శి డిఎస్పీ కె.ప్రకాష్ రావు, ప్రస్తుతం డిఎస్పీ నాగరాజు, గిద్దలూరు సిఐ కె.మల్లికార్జున, ప్రస్తుతం గిద్దలూరు సిఐ సురేష్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, గిద్దలూరు హెడ్ కానిస్టేబుల్ వెంకటరావు, కోర్ట్ లైజన్ ఏఎస్ఐ వి. స్వామి, కానిస్టేబుల్ ఎం. యల్లమందలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామంలో అప్పుల బాధతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్న గుడిపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. నాలి శివ తండ్రి నాలి వయసు(28) అప్పుల బాధ తట్టుకోలేక తన పొలంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి ఉన్న 8 ఎకరాలు కౌలుకు ఆరు ఎకరాలు తీసుకునిసాగు చేస్తున్నాడు. పంటల సాగు నిమిత్తం దాదాపు 25 లక్షల వరకు అప్పు చేశాడు. గత ఐదు సంవత్సరాలుగా పండగ పోవడంతో అప్పుల ఉబ్బిలో కూరుకుపోయాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్ర మానసిక వేదనతో బుధవారం పొలంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య. ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్ఎల్ పురంలో ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: తడి పొడిచెత్తలను వేరువేరుగా అందజేసి స్వచ్ఛ పల్లెలుగా తీర్చిదిద్దుకోవాలని జెడ్పీ సీఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి జి. వెంకట నాయుడు సూచించారు. చీమకుర్తి మండలం లోని ఆర్ ఎల్ పురం పంచాయతీ కార్యాలయం వద్ద ఘన వ్యర్థాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిల్ పిఓ పద్మజ., చీమకుర్తి ఎంపీడీవో కే రాఘవేంద్ర, గ్రామ సర్పంచ్ పి రమణమ్మ, డిప్యూటీ ఎంపీడీవో పి. అజిత, పంచాయతీ కార్యదర్శి జి. నరేంద్ర మరియు డివిల్ డిఓ.లు., డివిల్ పి ఓ. లు., ఎంపిడిఓ లు., డిప్యూటీ ఎంపి డిఓ లు తదితరులు పాల్గొన్నారు.




## అర్ధరాత్రి ఇంట్లో చోరీ



బల్లికురవ, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడిన ఘటన మండలంలోని ముక్తేశ్వరం పంచాయతీ రామాంజనేయపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై వై.నాగరాజు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గుంటుపల్లి గురుమూర్తి తండ్రి అంజయ్య చెందిన ఇంట్లోకి దండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. బీరువా పగులుగొట్టి,బీరువాలోని 03సవర్లు బరువు గల బంగారు ఆభరణాలు, 30తులాల బరువుగల వెండి ఆభరణములు రూ.1500లు నగదు దొంగిలించుకు పోయారని వారు తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి సంతమాగులూరు ఇన్స్పెక్టర్ కె.వెంకటరావు, బల్లికురవ ఎస్సై వై.నాగరాజు సందర్శించి సదరు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వారు తెలిపారు.

## విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: విద్యాభివృద్ధికి దాతలు చేయుత అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఈపూరుపాలెం జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేగూడి వెంకటసుబ్బయ్య సహకారంతో 2024–2025 పదోతరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతిభావంతులకు వీటిని అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యాదానం చాలా గొప్పదని.. విద్యకు చేయూత అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చెప్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారు చదువుల్లో పోటీపడి ఉన్నతంగా రానిస్తారన్నారు. కార్యక్రమంలో కంచర్ల సైని, దాసరి తులసి, హిమబిందు, సుమేరా, దివ్యశ్రీ, శశికాంత్, క్రాంతి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అధికారులతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుండి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో, మండలంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, వైద్యాధికారులు ఒక ప్రణాళిక ప్రకారం నివాస ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆయన తెలిపారు. నగరం మండలంలో, ఈదుపల్లి గ్రామం లో ఒక డెంగ్యూ మృతి నమోద యిందని ఆయన తెలిపారు. డెంగ్యూ వ్యాధి దోమ కాటు వలన వస్తుందని ఆయన అన్నారు. డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమలు వాటి సంతానాన్ని మంచినీటి పై వృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. ప్రజలు మంచినీటిని ఐదు రోజుల కంటే ఎక్కువ రోజులు నిల్వ చేయకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన తెలిపారు. మంచి నీటిని నిల్వ చేయాల్సిన పరిస్థితు ల్లో డ్రమ్ములపై దుస్తులతో, ఇతర వస్తువులతో వాటిని కప్పి ఉంచాలని ఈ ప్రకారంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ విషయమై సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి వాటిని ఎక్కడపడితే అక్కడ పడవేయ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో లకు ఆయన సూచించారు. ఎక్కడైనా ఒక్క జ్వరం వచ్చినట్లు తెలిసిన వారి బ్లడ్ శాంపిల్స్ సేక రించి వాటిని పరీక్షలకు పంపి వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, మండల ప్రత్యేక అధికారులు, డి ఎల్ డి వో లు, మున్సిపల్ కమిష నర్లు, అన్ని మండల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి తీర్థం పుచ్చుకున్న ధూళిపూడి సౌత్ మాజీ సర్పంచ్ యార్లగడ్డ చింతయ్య

నగరం, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ నాయకుడు, ధూళిపూడి సౌత్ మాజీ సర్పంచ్ యార్లగడ్డ చింతయ్య బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో చింతయ్యకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆయన బీజేపీలో చేరటంపట్ల పలువురు మండల బీజేపీ నాయకులు, అభిమానులు పలువురు అయనకు శు భాకాంక్షలు తెలిపారు.



## పిల్లలకు తల్లిపాలు శ్రేయస్కరం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: తల్లిపాలు పిల్లలకు శారీరిక, మేధస్సును మెరుగుపరుస్తాయని తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాగంబొట్ల పాలెం గ్రామంలో సిడిపిఓ ఆదేశాల మేరకు ప్రపంచ స్థాయి తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇచ్చినట్లయితే బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందన్నారు. అంగన్వాడీ కార్య కర్తలు, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, చంటి బిడ్డ తల్లులు పాల్గొన్నారు.

## భారత సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన‘నంబూరు’



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన విశ్రాంత కళాశాల ఉద్యోగి నంబూరు నాగభూషణరావు ఈనెల 14వ తేదీన పలు అవార్డులను అందుకోనున్నారు. హైదరాబాద్ నం దు కళాభారతిలో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన,మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నంబూరు నాగభూషణరావు వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు‘ భారత సేవారత్న’ నేషనల్ అవార్డ్ 2025, మరియు గౌరవ” డాక్టరేట్”అవార్డు 2025 అందించనున్నారు. నాగభూషణరావు గత మూడు దశాబ్దాలుగా విద్యాభివృద్ధి కొరకు మరియు వివిధ సేవా రంగాలకు ఆధ్యాత్మిక కార్యక్రమా లకు మరియు గ్రామస్థాయి నుండి మహాసభ వరకు ఆర్యవైశ్య సంఘంలో ఉన్న పలు పదవులను నిర్వహించి పలువురి మన్ననలను చూరగొన్నారు. వాసవి క్లబ్ ను వెల్లటూరు గ్రామంలో స్థాపించి ఇంటర్నేషనల్ పదవులను అలంకరించి అన్నిట ఎన్నో అవార్డును పొందియున్నారు. అలాగే వృత్తి పరంగా మద్దుల వెంకటగిరి రావు రామాయమ్మ డిగ్రీ కళాశాలలో నాలుగు దశాబ్దాలుగా సేవలందించి కళాశాల యాజమాన్యం మరియు తోటి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఉన్నతాది కారుల మన్నన లను పొంది ఉన్నారు. అలాగే రాష్ట్ర కళాశాల అధ్యా పకేతర, సభ్యుల, సంఘమునకు రాష్ట్రస్థాయి మెంబర్ గా మరియు ఎన్నికల అధికారిగా పదవులను అలంకరించారు. నాగభూషణరావు అవార్డులకు ఎంపికైన నేపథ్యంలో ఆయన మిత్ర బృందం,బంధువులు,పలువురు ఆయనను అభినందించారు.



## శంకర కంటి వైద్యశాల ఉచిత వైద్య శిబిరం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: జాతీయ అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారు, వాసవి క్లబ్స్ మార్కాపురం వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నందు ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం జరిపినట్లు జోన్ చైర్ పర్సన్ కందూరి రవికుమార్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ ప్రకటనలో తెలియజేశారు. మార్కాపురం పరిసర గ్రామాల నుండి దాదాపు 215 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించటం జరిగినది. అందులో 96 మందికి శుక్లం ఆపరేషన్ (ఐ.ఓ.ఎల్) అవసరమని శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది నిర్ధారించారు. వీరందరికీ ఉచితంగా బస్సు సదుపాయం, ఆపరేషన్లు, మందులు, కంటి అద్దాలు భోజన వసతి సదుపాయాలు ఉచితంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమములో శంకర్ నేత్రాలయం హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 4 గురు విద్యార్థి, విద్యార్థులు వివిధ క్రీడాంశములు యందు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనపరిచిరాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయుల పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయా మ ఉపాధ్యాయులు పి.రామా నాయక్ హెచ్. రామానాయక్ తెలిపారు. ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక కార్యక్రమం గత నెల జులై 31వ తేదీన యర్రగొండపాలెం గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణం నందు అథ్లెటిక్స్ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అడహక్ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ వేదిక బాపట్ల జిల్లా, చీరాల టిఆర్ఎస్, వైఆర్ఎన్ జూనియర్ కళాశాల యలమంచిలి నందు ఈ నెల 9 ,10, 11వ తేదీలలో 36వ రాష్ట్ర స్థాయి జూని యర్ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఈవెంట్స్ పోటీలకు ఈ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఒకే పాఠశాల నుండి 4 గురు విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి. శ్యామ్ ప్రసన్న తాంజలి, సీనియర్ ఉపాధ్యాయులు జి. విజయ మాణిక్యం, వి.నాగ మూర్తి, ఎస్.అనసూయ దేవి, షేక్. రహమత్ , టి.వెంకట శివ, షేక్. అబ్దుల్ సలామ్, డి.పోలయ్య , కె. కిరణ్ కుమార్, కె.శిరీష రాణి, షేక్ మహబూబ్ బీ, ఎం.కె. మహా దేవి, కె.ఆవు లయ్య, ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి. హెచ్. శ్రీరామ్, ఎ.రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి.సౌమ్య, జెడ్ .సౌజన్య, ఎస్.ఎం.ఎస్ చైర్మన్ షేక్ . ఖాదర్ వలీ, క్రీడల్లో మంచి ప్రతిభను కనపరిచి రాణించిన క్రీడాకారులు సిద్ధార్థ, దావణ్య, శివ లక్ష్మి, సంధ్య బాయిలను, శిక్షణ ఇచ్చి , రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్‌లను అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



## వివాహ వేడుకలో దివ్యేష్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో పీక్కిలి వెంకటేశ్వర్లు కుమారుడు చి.వెంకట విజయ భాస్కర్, లక్ష్మీదేవిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కుమారుడు దివ్యేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి, మంద్ల రంగనాయకులు, ఏఎంసి డైరెక్టర్ వినుకొండ చిన్న, తెలుగుదేశం నాయకులు బిల్లా రమేష్, వెంకటేశ్వర్లు, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



## కాశీ నాయన ప్రసాద వితరణలో బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో కాశీరెడ్డి నాయన దేవాలయంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త నారాయణ రెడ్డి ప్రతివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బిజెవైఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, వీర చక్రం, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, వెంకటేష్, మారుతి ప్రసాద్, డి.మహేష్, మునగనూరి రామకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ నారాయణ రెడ్డి కాశీ నాయన ఆశ్రమంలో ప్రతి బుధవారం అన్నదానం దాతల సహకారంతో నిర్వహించడం ఎంతో మంది ఆకలి తీరుస్తూ మరికొంతమందికి స్ఫూర్తిగా నిలవడం మంచి శుభ పరిణామమని తెలియచేయడం జరిగింది.

## సార్ధ్యం ర్యాలీలో బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: గురువారం ఉదయం ఒంగోలుకు విచ్చేయుచున్న సారథ్యం పేరుతో నిర్వహిస్తున్న ర్యాలీ, బహిరంగ సభకు విచ్చేయుచున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గం నుండి బిజెపి బీజేవైఎం కిసాన్ మోర్చా మహిళా మోర్చా బీసీ సెల్, ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ కార్యకర్తల ందరూ అధిక సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్థాయి కార్యకర్తలు, బూత్ మెంబర్లు అందరు పాల్గొని జయప్రదం చేయాలని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ పీవీ కృష్ణారావు పిలుపునిచ్చారు.

## చుండూరు మృతవీరులకు నివాళులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ట్రంకు రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం మాల ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చుండూరు మృతవీరులకు, ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ చుండూరు రెడ్లు ఎనిమిది మంది మాలలను అతికిరాతకంగా చంపి తుంగభద్ర నదిలో పడవేసిరని తెలిపారు. ఈ కేసులో మొత్తం పదిమంది చంపబడితే రెడ్లు ముక్కలు ముక్కలుగా నరికి చంపారు అని తెలిపారు. న్యాయవ్యవస్థ మాత్రం బాధితులకు న్యాయమైన తీర్పు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పోరాటాల ద్వారా ఖ్యాతి గడించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, క్రాంతి రాజు, గౌతం బ్రహ్మయ్య, ఆర్తి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఏపిలో నూతన రైల్వేలైన్ల ఏర్పాటుకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన రైల్వే లైన్ల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో పూర్తిగాను రాష్ట్రం నుంచి వెళ్ళే నూతన రైల్వే లైన్లు ఏర్పాటు, వాటి పొడవు, కేటాయించిన, వాడిన నిధులు, దీర్ఘకాల లైన్ల పూర్తి గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైశ్నవ్ వివరణ ఇచ్చారు. కేంద్రం, రాష్ట్రం 50:50 భాగస్వామ్యంతో 266 కి.మీ. పొడవుతో రూ.2,706 కోట్లు వ్యయంకాగల నూతన కడప-బెంగళూరు రైల్వే లైను నిర్మాణంలో వున్నదని, 2025 మార్చి నాటికి రూ.358.60 కోట్లు ఖర్చు చేయబడినదని తెలిపారు. రూ.1,353 కోట్లకు గాను, ఆంధ్రప్రదేశ్ రూ. 189.95 కోట్లు మాత్రం డిపాజిట్ చేసిందని, మిగతా మొత్తం డిపాజిట్ చేసిన వెంటనే పనులు జరుగునని తెలిపారు. 2021 జూన్ లో ఆంధ్రప్రదేశ్ సదరు లైనులో మార్పు కోరగా, ముద్దనూరు - పులివెందుల - ముదిగుబ్బ - సత్య సాయి ప్రశాంతి నిలయం - స్టేషన్ల తో 105 కి మీ. మంజూరుచేయబడినదని తెలిపారు. నూతన రైల్వే లైన్లు మంజూరనేది నిరంతర ప్రక్రియ అని, దానికి పలు అనుమతులు పొందవలసివుండునని తెలిపారు. రైల్వే లైన్లు పూర్తికావడం అనేది రాష్ట్రాలతో సంప్రతింపులు - అనుమతులు, భూ సేకరణ, అటవీ అనుమతులు, రాష్ట్రాల వాటాల డిపాజిట్, ప్రాజెక్టుల ప్రాధాన్యత, అడ్డంకుల తొలగింపు, చట్టబద్ధ అనుమతులు పొందడం, ఆ ప్రాంత భౌగోళిక - స్థలాకృతి పరిస్థితులు, ఆ ప్రాంత శాంతి భద్రతలు, ఆ ప్రాంత వాతావరణ పరిస్థితులు వంటి వాటిపై ఆధారపడి ఉండునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## ఏలూరి సమక్షంలో భారీ చేరికలు



**మొదటి పేజీ తరువాయి** దుడ్డు నాగయ్య, షేక్ నాగూర్ భాష, కట్టమూడి శివయ్య, గన్నవరపు బ్రహ్మానందం, అచ్చి ఆంజనేయులు, షేక్ మౌలాలి, గోరంట్ల సాంబయ్య, అచ్చి ఆంజనేయులు, కట్టా వెంకటేశ్వర్లు, ముక్తిపాటి శ్రీనివాసరావు, బత్తుల రమేష్, కొండమూరి గురవయ్య తదితరులు పార్టీలో చేరారు.

**లక్కవరం:** గ్రామ సర్పంచ్ అట్లూరి జెస్సి బాబుతో పాటు వెంకటరాజు, శేషయ్య, మోషే, మరియా బాబు, శ్రీను, ఆత్మ, జకరయ్య, శ్యాంబాబు, మాగయ్య, విజయ్, ఆనందరావు, బాబురావు, రత్నరాజు, రామారావు, శాంసన్, ఏసురత్నం, వెంకటరాజు, పేరయ్య, కమలయ్య, రామ సుబ్బయ్య, గద్దె మరియా బాబులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

**నాగరాజుపల్లి:** నాగరాజుపల్లికి గ్రామానికి చెందిన వైసిపి మండల సీనియర్ నేత కాపు నాయకుడు దాసం హనుమంతరావుతో పాటు వైసిపి కి చెందిన నాగరాజు పల్లి గ్రామానికి చెందిన: జడ శ్రీను, దాసం శేషయ్య , దాసం సింగయ్య, దాసం ఆంజనేయులు, యమాల శ్రీనివాస్, నాగళ్ళ వెంకట ప్రసన్న, షేక్ మహమ్మద్ బుడే సాహెబ్,తేజ, మిండ కంటి గోపి, జడ ప్రసాదు, దాసమ్ అంజయ్య లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ఒంగోలుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ రాక

### నగరంలో భారీ స్వాగత ఏర్పాట్లు, ర్యాలీ, సభ

### మీడియాతో 20 సూత్రాల అమలు పథకం రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ లంకా దినకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నేడు ఒంగోలు నగరానికి రానున్నట్లు 20 సూత్రాల అమలు పథకం రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. బుధవారం ఒంగోలులోని సభా స్థలి ఎంఎస్ కళ్యాణ మండపంలో ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పర్యటన షెడ్యూల్‌ను వివరించారు. గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఒంగోలు రానున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుని హోదాలో తొలిసారి వస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు బిజెపి శ్రేణులు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి జిల్లాలోని పలు సమస్యలను తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరనున్నట్లు తెలిపారు. ఒంగోలులో వేలాది మందితో కనీవినీ ఎరుగని రీతిలో వేలాది



మంది కార్యకర్తలతో ర్యాలీ చేయనున్నట్లు తెలియజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఒంగోలు పర్యటన గురించి వివరించారు. నేడు ఉదయం 8 గంటలకు పాత బైపాస్ రోడ్డులో విందు భోజనం హెూటల్ దగ్గర చాయ్ పే చర్చా కార్యక్రమం, 10 గంటలకు లాయర్‌పేట సాయిబాబా గుడి దగ్గర టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళి, తదుపరి ఒంగోలు పాత కూరగాయల మార్కెట్ దగ్గర నుంచి ఎంఎస్ కళ్యాణ మండపం వరకు ర్యాలీ, అనంతరం ఎంఎస్ కళ్యాణ మండపంలో సభ జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఢిల్లీ రెస్టారెంట్ వల్లూరు దగ్గర నేషనల్ హైవే దగ్గర మేధావులతో సమావేశమవుతారని తెలిపారు. రాత్రి బిజెపి కార్యకర్త ఇంటిలో భోజనంతో పర్యటన ముగియనుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, జిల్లెళ్ళమూడి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు





## బిజెపి మరింతగా బలపడాలి

**మొదటి పేజీ తరువాయి** ఉండే ప్రతి భారతీయుడు నేను భారతీయుడ్ని అని సగర్వంగా చెప్పుకునే విధంగా మోడీ పాలన చేస్తున్నారని చెప్పారు. సింధూరం పేరుతో ఆపరేషన్ చేసి దేశ మహిళల సింధూరాన్ని కాపాడుతున్న వ్యక్తిగా చరిత్రలో మోడీ నిలిచారన్నారు. ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక దేశంగా భారతదేశాన్ని నిలబెట్టారని, త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా బలపడుతున్నామని తెలిపారు. 2040కు ప్రపంచ దేశాలలోనే ఒకటవ ఆర్థికదేశంగా ఉండే విధాంగా దేశ ప్రధాని కార్యాచరణ రూపొందించారన్నారు. నరేంద్ర మోడీ అంటేనే ప్రపంచ దేశాల అధిపతులు కూర్చున్న వారు లేచి మరి స్వాగతం పలికే రోజులొచ్చాయన్నారు. బాపట్ల జిల్లాలో స్వాతంత్ర సమర యోధుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, సరైన ప్రాధాన్యత బిజెపి నాయకులకు లేదని విమర్శలొస్తున్న నేపథ్యంలో కూటమిలో మన వంతుగా నామినేటెడ్ పదవులు తీసుకువస్తున్నామన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యలతో ఉన్న ప్రజలను అధికారుల వద్దకు తీసుకువెళ్లి పరిష్కరిస్తే నాయకుడిగా ఎదుగుతారన్నారు. సమస్యలు ఉన్న ప్రజల వద్దకు మీరు వెళ్లి సమస్యలు పరిష్కరించాలని, త్వరలో వచ్చే మున్సిపల్ పంచాయతీ ఎన్నికలలో బిజెపి కార్యకర్తలు పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. బాపట్ల జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు నాయకత్వంలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగరవేయాలని, కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారులు రైల్వేస్టేషన్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎన్నో రహదారులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్నామని, బాపట్ల జిల్లాలో డిఫెన్స్ క్యారీడర్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, మరోసారి బాపట్ల వస్తా రేపల్లెతో పాటు ఇతర ప్రాంతాలలో పర్యటన చేస్తానని తెలియజేశారు.

# దర్శి అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం

**మొదటి పేజీ తరువాయి** ఫిల్టర్ బెడ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు. మొత్తం తొమ్మిది ఫిల్టర్ బెడ్లో కేవలం రెండు మాత్రమే పని చేస్తున్నాయని మిగిలిన ఏడింటికి మరమ్మతులు అవసరమని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరగా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. అదేవిధంగా సీఎం ఇచ్చిన హామీల అమలులో భాగంగా రూ.17 కోట్ల నిధులతో చేపట్టనున్న డిగ్రీ కళాశాల పక్కా భవనాల నిర్మాణానికి కూడా అంచనాల రూపొందించాలని కలెక్టర్‌తో చర్చించినట్టు తెలిపారు. ఐదు కోట్లతో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైన్ల నిర్మాణం, దర్శి హై స్కూల్ ఫ్లోరింగ్ మరమ్మతుల పనులను చేపట్టాలని కోరారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు విచ్చేసిన తూర్పు వీరాయపాలెంలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చకచకా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. రెండున్నర కిలోమీటర్లు రోడ్లు, 7 కిలోమీటర్ల డ్రైన్లు, 90 మందికి ఇళ్ల పట్టాలు, తూర్పువీరాయపాలెం నుండి సామంతపూడి వైపు వెళ్లే రోడ్డు నిర్మాణం, కల్వర్టు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలను తక్షణమే ప్రారంభిస్తామని కలెక్టర్ ఇచ్చినట్టు చెప్పారు. దొనకొండ మండలంలోని ఆరవెల్లిపాడులో 130 మందికి తల్లికి వందనం నిధులు సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోవడంతో తక్షణమే ఆ సమస్య పరిష్కారానికి కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించారు. నియోజకవర్గంలో అంగన్వాడీ భవనాలు అసంపూర్తి పనులపై సుదీర్ఘంగా చర్చించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దర్శిలో అభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీల భాగంగా నిలిచిపోయిన దర్శి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నియోజకవర్గ టిడిపి నేతలు నవ్వులూరి విద్యాసాగర్, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావులు ఉన్నారు.





## విష జ్వరాలు అదుపు చేయటమే లక్ష్యం: జెసి

నగరం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఈదుపల్లి గ్రామంలో వ్యాప్తి చెందుతున్న విష జ్వరాలను అదుపు చేయటమే లక్ష్యంగా చర్యలు చేపట్టామని జాయింట్ కలెక్టర్ గంగాధర్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ఈదుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో నెలకొన్న పరిస్థితులను ఆయన సమీక్షించి, గ్రామస్తుల కోర్కె మేరకు ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు మంచినీటి పథకం ద్వారా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రభలు తున్న విష జ్వరాలకు అధికారులు స్పందించారని మురుగునీరు పారుదల కాల్వల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక మండల తహశీల్దారు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిపీఓ ప్రభాకర్, మండల తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విషజ్వరాలు అదుపు చేయటమే లక్ష్యం: జేసి





నగరం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఈదుపల్లి గ్రామంలో వ్యాప్తి చెందుతున్న విష జ్వరాలను అదుపు చేయటమే లక్ష్యంగా చర్యలు చేపట్టామని జాయింట్ కలెక్టర్ గంగాధర్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ఈదుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో నెలకొన్న పరిస్థితులను ఆయన సమీక్షించి, గ్రామస్తుల కోర్కె మేరకు ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు మంచినీటి పథకం ద్వారా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రభలుతున్న విష జ్వరాలకు అధికారులు స్పందించారని మురుగునీరు పారుదల కాల్వల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక మండల తహశీల్దారు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్, మండల తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీసీఆర్‌సీ కార్డులతో లబ్ధి

నగరం, మేజర్‌న్యూస్: కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డు తీసికుంటే ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందవచ్చని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి గ్రామంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు ఎరువులు వాడే సమయంలో నత్రజని, భాస్వరం, పొటాష్ ఎంత మోతాదులో ఎప్పుడెప్పుడు వాడాలో వివరించారు. అన్నదాత సుఖీభవ పోర్టల్లో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసికోవచ్చన్నారు. ఖరీఫ్ వరి పంట సాగుచేసే రైతులు పిఎంఎఫ్‌బివై పథకం క్రింద ఒక ఎకరానికి రూ.800లు వరి పంటల భీమా క్రింద ప్రీమియం ఆగస్టు 15వ తేదీలోపు చెల్లించాలన్నారు. అనంతరం క్షేత్ర సందర్శనలో భాగంగా వరి నారుమళ్ళు, పచ్చిరొట్ట పైర్లను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు పి. చైతన్య, టీడీపీ నాయకులు పమిడిపాముల వీరయ్య, కారంకి వెంకటసుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.



## కొండపి -1, అనకర్లపూడి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

కొండేపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండపి -1, అనకర్లపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మాల్యాద్రి అధ్యక్షత వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయు వివిధ రకాల పంటలకి సంబంధించి సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు కులంకుశంగా వివరించారు. అదేవిధంగా జిల్లా వనరుల కేంద్రం అధికారిణి శైలజా మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేయుపంటల్లో వచ్చే తెగులు, పురుగులు నివారణ చర్యలు గురించి వివరించి దీనికి సంబంధించిన కరపత్రాలు రైతులకు అందచే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఇఓ పి.కుమార్, విఎఎ వెంకటేశ్, విఆర్వో శ్రీనివాసులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్‌లో పంటలు నమోదు తప్పనిసరి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు తమ గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ-క్రాప్ లో పంటలు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ మహేష్ బాబు సూచించారు. బుధవారం మండల పరిధిలోని అరవపల్లి నల్లూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వరి పంటకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రీమియంను ఆగస్టు 15 లోపు చెల్లించుకోవాలని తెలిపారు. ఎకరానికి ఎనిమిది వందల రూపాయలు చెల్లించినచో ఎకరానికి నలభై వేల రూపాయలు బీమాకు అనుమతి పొందుతారని తెలిపారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా పెండింగ్ జాబితా ఎన్ పి సి ఐ లింక్ జాబితా ప్రదర్శించబడుతున్నందున రైతులు ఆ జాబితాలను పరిశీలించి, ఎన్ పి సి ఐ లింక్ లేని వారు తక్షణమే తమ బ్యాంకులో ఎన్ పి సి ఐ లింక్ చేయించుకోవాలి లేదా పోస్ట్ ఆఫీసులో కొత్త ఖాతా తెరవాలని తెలిపారు. ముఖ్యంగా, కేవైసీ చేయించుకున్న రైతులకే అన్నదాత సుఖీభవ నిధులు జమ అయ్యాయని కేవైసీ చేయని రైతులు సమీప రైతు సేవ కేంద్రానికి వెళ్లి తక్షణమే కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు విడుదల చేశారని కేవైసీ అవ్వని వారికి పేమెంట్ ఆగినదని పెండింగ్ లిస్టు ప్రతి ఒక్క ఆర్‌ఎస్కే నందు పొందుపరిచారని వివరాలు సరిచూసుకొని ఈ నెల 31 లోపున వివరాలు సరిగా నమోదు చేసుకున్నచో తిరిగి లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమములో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వి లక్ష్మణ సాయి, సుధీరు గ్రామ నాయకులు వీఆర్వోలు పాల్గొన్నారు.



## రైతులు ఈ-పంట నమోదు చేయించుకోవాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఖరీఫ్ 2025లో వేసిన ప్రతి ఎకరా భూమిని, ఈ- పంట నమోదు ప్రక్రియలోకి తీసుకురావాలని, వ్యవసాయ, ఉద్యాన, పట్టు, కు చెందిన పంటలు సామాజిక వనాలు- సోషల్ ఫారెస్ట్ అయినా సరే, నమూదు తప్పని సరి అని, ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు, రాయితీలకు పంట నమోదు ప్రామాణికమని, మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు తెలిపారు.తాళ్ళూరు -1, 2 గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిని రైతులతో ఏవో మాట్లాడుతూ, పంటల నమోదుకు, భూమి గల రైతులు, కౌలురైతులు సహకరించాలని, వారి పోలాలను ఈ-పంటలో నమొయ చేయించు కోవాలని, అది తప్పని సరిగా చేయ వలసిన పని అని ఆయన తెలిపారు.మండలంలోని అందరు వి.ఎ.ఎ గ్రామంలోని రైతులందరికి తెలిసే విధంగా మసీదు, గుడి, చర్చి లో ప్రకటించి, చాటింపు వేయించి నమోదుచేయాలని తెలిపారు. కార్యక్రమంలో వి.వి.ఎ సాయిరాంం, విషరీస్ అసిస్టెంట్ మణికంఠ, రైతులు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల: మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ ఉల్లంఘనల నివారణ చర్యలలో భాగంగా ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 48 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయబడినట్టు తెలిపారు. వీరిని సంబంధిత న్యాయస్థానాలలో హాజరుపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్ర ణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే, అతివేగం, హెల్మెట్ ధారణ, బ్లాక్ స్పాట్ సందర్శన వంటి వాటి పై కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## ఎస్సై సైదుబాబు సేవలు అద్భుతం




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ సైదులు బాబును పట్టణ పోలీస్ స్టేషన్ నందు భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా సబ్ ఇన్స్పెక్టర్ సైదులు బాబును అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. అనేక సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలను గౌరవిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి స్టేషన్ నుంచి తిరిగి పంపించడం అభినందనీయమని, అటువంటి మంచి అధికారి సైదులు బాబును అభినందిస్తూ సన్మానించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మహిళల పట్ల చూపించే గౌరవం, మహిళల సమస్యలను పరిష్కరిస్తూ మహిళలకు భద్రత పట్ల భరోసాను కల్పించే వ్యక్తి ఎస్సై అని తెలిపారు. గతంలో పోలీస్ స్టేషన్కు పలుమార్లు పలు సమస్యలపై వచ్చినప్పటికీ మహిళలకు సరైన గౌరవం అందలేదని అన్నారు. ప్రస్తుతం పట్టణ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సైదులు బాబు సేవలను మంచితనాన్ని అభినందించవచ్చని ఆమె అన్నారు. ఈ అభినందన సభలో మహిళలు ఉన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్ ధరించాలి: సిఐ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలు జరగకుండా గ్రామ ప్రజలు జాగ్రత్త వహించాలని రేపల్లె సీఐ. సురేష్ బాబు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండలములోని అచ్యుతాపురం గ్రామంలో ఆయన సందర్శించి గ్రామ ప్రజలతో మాట్లాడారు. రోడ్డు మీద వాహనాలను వారు పరిశీలించారు. రోడ్డుమీద వాహనాలు వెళ్ళేటప్పుడు గ్రామ ప్రజలు రోడ్డుకు అడ్డంగా ఆదరి నుంచి ఈదరికి ఈ ధరించి ఆదరికి వెళ్ళరాదన్నారు. వాహనాలు వెళ్లేంతవరకు ఆగి నెమ్మదిగా వెళ్లాలన్నారు. ఆయనతో పాటు అడవుల దీవి ఎస్సై బత్తుల బాబురావు ఉన్నారు.



## పలు గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో మండల వ్యవసాయ అధికారి అన్నదాత సుఖీభవ పథకంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వారు విడుదల చేసిన రూ.7వేలు బ్యాంకు ఖాతాల నందు జమకాని ఎడల సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసినదిగా తెలియజేశారు. తాసిల్దార్ లాగిన్లలో ఉన్నటువంటి డెత్ కేసులు, మిస్ మ్యాచ్ ఆధార్లను సంబంధిత విఆర్వోని సంప్రదించి, 50 రూపాయలు సర్వీస్చార్జిల్లిం, చిసరిచేసుకోవాలని తెలియజేశారు. ఖరీఫ్ 2025 ఈ పంటలో ప్రతి ఒక్క రైతు వారి పంటలను నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. పియంఎఫ్‌బివై పంటల బీమా పథకాన్ని నాన్‌లోని ఫార్మర్స్‌కి ఈ నెల 14వ తేదీ వరకు, బ్యాంకు లోన్ పొందిన రైతులకు ఈనెల 30వ తేదీ వరకు పంటల భీమా చేసుకోవడానికి అవకాశం ఉందని తెలియజేశారు. అనం తరం సమగ్ర పంటల యాజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కా పురం డి.బాలాజీ నాయక్, ఎపి సిఎన్‌ఎఫ్ మేరీ మణి, ఏఈఓ దేవేందర్ గౌడ్, విఎఎ వెంకటేశ్వర రెడ్డి, మంగలకుంట, తాడివారిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్స్ పోస్టులకు ఆహ్వానం: సిడిపిఓ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఉలవపాడు ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్త, 13 హెల్పర్స్ పోస్టులకు దరఖాస్తులు చేసు కోవాల్సిందిగా సి.డి.పి.ఓ డి.మాధవి లత బుధవారం తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలోని గుడ్లూరులో అంగన్వాడీ కార్యకర్త ఎస్టి పోస్టు-1, గుడ్లూరు మండలంలో-7 హెల్పర్స్ పోస్టులు అమ్మవారిపాలెం గ్రామంలో ఎస్సీ పోస్టు1, జనరల్ పోస్టు-1, గుండ్ల పాలెంలో జనరల్ పోస్టు-1, తెట్టులో ఎస్టి పోస్టు-1, పురేటిపల్లి జనరల్ పోస్టు-1, గుడ్లూరులో ఎస్సీ పోస్టు-1, చేవూరులో జనరల్ పోస్టు-1, లింగసముద్రం మం దలం చీమల పెంట గ్రామంలో జన రల్ హెల్పర్ పోస్టు-1, ఉలవపాడు మండలంలో హెల్పర్ పోస్టులు-4 భీమవరంలో ఎస్సీ పోస్టు-1, చాకిచర్ల గ్రామంలో ఎస్సీ పోస్టులు-2, మన్నేటికోట పంచాయతీలోని శంకర్



నగర్ కాలనీలో ఎస్టి పోస్టు-1, ఆత్మకూరులో ఎస్సీ పోస్టు-1, ఈ నెల 26వ తేదీ లోపు ఐసిడిఎస్ ప్రాజెక్టులో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా సి.డి.పి.ఓ కోరారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై, 21నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారై ఉండాలి, స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలని ఆమె తెలిపారు.




## స్మార్ట్ మీటర్ల ఏర్పాటను ఉపసంహరించుకోవాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని కోరుతూ బుధవారం గిద్దలూరు డివిజన్ విద్యుత్ డిఈ శేషగిరి రావుకి ప్రజా సంఘాల ఐక్యవేదికగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టి.ఆవులయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వలన ప్రజలపై అదనపు భారాలు పడతాయన్నారు. ఈ పాటికి ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై చార్జీల బాదుడు వేచేస్తున్నారని విమర్శించారు. ఆదానీ కంపెనీతో జరిగిన సెకి ఒప్పందాలను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేసిన వాగ్దానం మేరకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకర విద్యుత్ సంస్కరణలు చట్ట సవరణలను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జి.రాజు, నరేంద్ర, డి.రమణారెడ్డి, ఎస్‌కే బాషా, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## శిశువుకు తల్లిపాలే రక్ష

కొల్లూరు,మేజర్ న్యూస్: తల్లిపాలే శిశువుకు రక్షణగా ఉపయోగపడతాయని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని అన్నారు.బుధవారం బొద్దులూరుపాడు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి.ఈ సమావేశంలో సూపర్వైజర్ రజనీ మాట్లాడుతూ నవ మాసాలు మోసి బిడ్డను కానీ పెంచడంలో తల్లి పాత్ర కీలకంగా ఉంటుందని ఉన్నారు. శిశువు పుట్టగానే తల్లిపాలు అందించడం వలన పోషకాహారం తో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పసి వయసులో తీవ్రమైన వ్యాధుల భారీన పడకుండా శిశువును తల్లిపాలు కాపాడతాయన్నారు. బిడ్డ ఎదిగి తన అంతట తాను నిలబడే వరకు తల్లిపాలు అమృతంగా పనిచేస్తాయన్నారు. అందుకే తల్లులకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఆగస్టు ఒకటి నుండి ఏడవ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు.ముందుగా తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నగరాజకుమారి, రాజ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.



## శ్రీను మాస్టర్ సేవలు వెలకట్టలేనివి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాల పాఠశాల హిందీ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయ వృత్తిలో తను పని చేస్తున్న పాఠశాలలో వసతుల కల్పనకు దాతల సహకారమే గాక తన సొంత నిధులు ఖర్చు చేయడమే కాకుండా పాఠశాలకు 5కిమీ దూరంలో ఉన్న బయన్న స్వామి గూడెం నుండి విద్యార్థులను తమ పాఠశాలలో చేర్చుకొని వారికీ ఆర్‌డిటి సహకారంతో ఆటో సౌకర్యం కల్పించారు. ఈ విద్యా సంవత్సరం ఆర్‌డిటి నిధులు నిలిపి వేయడంతో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తన సొంత నిధులు ప్రతి నెల ఆటో వారికి అందజేస్తు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ అతన్ని ప్రశంసిస్తూ తాము కూడా సహాయం చేస్తామని చెప్పడం విశేషం. అందరూ ఆ ఉపాధ్యాయుడికి అభినందనలు తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై టి.శ్రీరామ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్, సీఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఎస్సై శ్రీరామ్ పట్టణంలోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాల ,జనసీ కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో సైబర్ నేరాలు లైంగిక నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ ,రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఎస్సై శ్రీరామ్ మాట్లాడుతూ సెల్ ఫోన్లలో అనవసరమైన తెలియని యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోవద్దని తెలిపారు. బ్యాంకు అధికారుల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి చెప్పమని అడిగితే స్పందించ వద్దని ఏ బ్యాంకు వారు ఓటిపిలు చెప్పమని అడగరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే సమయంలో హెల్మెంట్ ధరించాలని తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. విద్యార్థినులు గుడ్ టచ్ బాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ ,మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో పోలీసు వారి సహాయం పొందాలంటే 100, 112కు కాల్ చేయడం ద్వారా సత్వరం సహాయం అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థలు చైర్మన్ ఉన్నాం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాల భాస్కర్, నరేంద్రబాబు, షియాజ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివనగర్ కాలనీలోని వెనుక బడిన తరగతుల బాలికల వసతి గృహమును మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన విద్యార్థులతో మమేకమై వసతి గృహంలో వసతి సదుపాయము, మెనూ అమలు గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. బాలికలతో కూర్చుని భోజనము రుచి చూసి సంతృప్తి వ్యక్త చేశారు. గతంలో ప్రభుత్వం బాలికలకు శానిటేషన్ ప్యాడ్స్ ఇచ్చేవారిని ప్రస్తుతము ఇవ్వడం లేదని బాలికలు చైర్మన్ దృష్టికి తెచ్చారు. చైర్మన్ స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి ప్యాడ్స్ సరఫరా చేసే విధంగా చేస్తామని అలా కాని పక్షంలో దాతల ద్వారా శానిటేషన్ ప్యాడ్స్ సరఫరా చేయిస్తామన్నారు. వసతి గృహం ప్రాంగణంలో నాలుగు పురాతన గదులు నిరుపయోగంలో ఉన్నందున ఆ గదులలో దుర్గంధముతో హాస్టల్ బాలికలు చాలా ఇబ్బంది పడుతున్నారని గుర్తించారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థానిక శాసనసభ్యులతో సంప్రదించి వెంటనే చర్యలు తీసుకునే విధంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సుజాత పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండల తాసిల్దార్ కార్యాలయం నందు బుధవారం గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకి అన్నదాత సుఖీభవ పెండింగ్ జాబితాపై మీటింగ్ నిర్వహించడం జరిగినది. మండల రెవెన్యూ అధికారి చిరంజీవి మాట్లాడుతూ చనిపోయిన రైతుల పెండింగ్ డేటా, మిస్ మ్యాచ్ ఆధార్, లిటిగేషన్ ల్యాండ్ రైతుల జాబితాను గ్రామ సభలు నిర్వహించి రైతుల సహకారంతో పెండింగ్లో ఉన్న జాబితాను క్లియర్ చేయవలసిందిగా ఆదేశించడం అయినది. రైతులకు వారి పరిధిలోని సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్ దగ్గర అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా తెలియజేయమని కోరారు. మండల వ్యవసాయాధికారిని కే. బుజ్జి బాయ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి, లబ్ధి పొందని వారు రైతు సేవ కేంద్రాలలో గ్రీవెన్స్ రైజ్ చేయించుకోవలసినదిగా కోరారు. అనంతరం రాయవరం, గోగులదిన్నె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పెండింగ్ జాబితాను రైతులకు చదివి వినిపించడం జరిగినది. పట్టాదారు పాస్ బుక్‌కి ఆధార్ లింక్ అవ్వని రైతులు వెంటనే మీ గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి ఆధార్ లింక్ చేయించుకుని, రైతు సేవ కేంద్రాలలో గ్రీవెన్స్ పెట్టుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



## రైతులు ఆధార్ అనుచందానం చేసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్:పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు పొలంకు ఆధార్ నెంబరు లింక్ అయి ఉండాలని మండల వ్యవసాయాధికారి సుమంత్ కుమార్ అన్నారు. కర్లపాలెం పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమంత్ కుమార్ మాట్లాడుతూ పొలంకు ఆధార్ నెంబర్ లింకు అయితేనే అన్నదాత సుఖీభవ కు అర్హత పొందుతారన్నారు. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలన్నారు.పంట నమోదు చేసుకొంటేనే పంటల బీమా,సున్నా వడ్డీకి రుణాలు, పంట నష్టపోతే నష్ట పరిహారం,పంట కొనుగోలు కేంద్రాలకు అమ్మవచ్చున్నా రు. విస్తారణాధికారి భాగ్యలక్ష్మి,వినయ్, రైతులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని ఐసీడీస్ సూపర్వైజర్ సౌజన్య అన్నారు. కర్లపాలెం మండలంలోని కొత్తనందయపాలెం గ్రామంలో ఓ మైనర్ బాలికకు ఈ నెల 8 న వివాహం చేయుటకు నిశ్చయించుకొన్నారనే విషయం ఐసీడీస్ కు తెలియడంతో బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే ఇబ్బందులను బాలిక తల్లిదండ్రులతో చెప్పి వివాహంను ఆపించారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ షేక్ నజీమా ,ఏ ఎన్ ఎం జయశ్రీ, ఐసీపీస్ మెంబర్లు రాము, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.



## ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో తడి పొడి చెత్తను సేకరించి షేడ్ కు తరలించి తడి పొడి చెత్తగా వేరుచేసి ఎరువును తయారుచేయాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి కె ఎల్ ప్రభాకర్ అన్నారు.కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహణపై బాపట్ల జిల్లాలోని ఎంపీడీలు, ఈ ఓ ఆర్ డి లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.హ్యాండ్స్ అన్ ట్రైనింగ్ లో బాగంగా ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్త సేకరణ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు,డీడీఓ లు పద్మావతి ,విజయలక్ష్మి ,పద్మ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, ఏలీషాబాబు, బాబూరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఈ. విజయబాబు పాల్గొన్నారు

# విష జ్వరాలతో అల్లాడుతున్న పల్లెలు



రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామాల్లోని పారిశుధ్యం లోపం వలన డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి పల్లెలు పాడి పంటలకు ప్రకృతి స్వచ్ఛతకు పట్టుగొమ్మలు కానీ ప్రభుత్వాలు పల్లెలకు నిధుల కేటాయింపు లేకపోవడం పారిశుధ్య లోపం స్పష్టంగా కనబడుతోంది. పల్లెల్లో కూడా ప్రమాదభరితమైన దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయి. దోమల కాటు వల్ల వల్ల మలేరియా ఫైలేరియా డెంగ్యూ వ్యాధులు పల్లెల్లో ప్రబలుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ఇటీవల కురిసిన వర్షపునీరు మురుగు గుంటలో చేరి దోమలు విపరీతంగా పెరిగిపోయాయి పంచాయతీ అధికారులు పాలకులు పంచాయతీల అభివృద్ధిపై మురుగు కాలువలపై బ్లీచింగ్ చల్లించటానికి కూడా తిరిక లేకుండా ప్రజల ప్రాణాలను గాలికి వదిలేశారు. దీంతో గ్రామాలలో విష జ్వరాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్క మండలమైన నగరం మండలంలో డెంగ్యూ జ్వరంతో దంపతులు మృతి చెందడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎక్కడ డెంగ్యూ వ్యాపిస్తుందని భయాందోళనలతో జీవనం సాగిస్తున్నారు. అధికారులు దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లిన పంచాయతీలో బ్లీచింగ్ కొనటానికి గాని చల్లించటానికి గాని నిధులు లేవని అధికారులు తమ చేతి డబ్బులు వాడాల్సి వస్తుందని సమాధానం చెబుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అటు ప్రజాప్రతినిధులు ఇటు అధికారులు పట్టించుకోవడం విష జ్వరాలతో ప్రాణాలు పోయే విధంగా ఉంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాలలో బ్లీచింగ్ చల్లించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని లేనియెడల గ్రామాలలో విష పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డెంగ్యూ డేంజర్ గా మారింది ఏడిస్ ఈజిప్టి దోమల కాటు ద్వారా మానవులకు వ్యాపిస్తుంది. ఈ దోమలు డెంగ్యూ వైరస్ వాహకాలుగా పనిచేస్తాయి డెంగ్యూ సోకిన ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యక్తి నుండి మరొక వ్యక్తికి వ్యాపిస్తాయి. వ్యాధిన గ్రామాల్లో వ్యాప్తి చెందకుండా ప్రజలకు శోకకుండా ఉండుటకు మెరుగైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలనీ ప్రజల కోరుతున్నారు. అంతేకాకుండా విద్యుత్ ను అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు తీసివేస్తున్నారని రాత్రి సమయాలలో ఏలా పాలా లేకుండా విద్యుత్ లో కట్ చేయడం వల్ల దోమలతో అల్లాడిపోతున్నామని పసిపిల్లలు వృద్ధులు అనారోగ్యలు దోమలతో నిత్యం యుద్ధం చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని విద్యుత్ శాఖ అధికారులు కూడా గ్రామీణ ప్రాంత ప్రజలపై వివక్షత చెప్పకుండా విద్యుత్ ను వేళా పాల లేకుండా కట్ చేయరాదని కోరుతున్నారు.



## అంగవైకల్యం వెంకటేష్‌కి వీల్ చైర్ అందజేత

మార్టూరు, మేజర్‌న్యూస్: గ్రామంలోనే పడమట బజారు పాండురంగ స్వామి గుడి దగ్గర యలగాల మాధవి కుమారుడు వెంకటేష్ అంగవైఖల్యం కారణంగా ఇంటికే పరిమితమాయ్యడు. దీంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలకోటి రెడ్డి సహకారంతో సుమారు రూ.6వేలు విలువైన వీల్ చైర్ వెంకటేష్‌కి ఇవ్వడం జరిగింది. ఈ వీల్ చైర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మాధవి సంతోష వ్యక్తం చేశారు.మా అవసరం గుర్తించి వెంటనే రోటరీ క్లబ్ ద్వారా అందించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరావు, తాళ్లూరి సాంబశివరావు, జాస్తి సాంబశివరావు, వంకాయలపాటి వెంకట శేషు బాబు, మాస్టారు పాల్గొన్నారు.



## వేములపాడు సెక్టార్‌లో తల్లిపాలు వారోత్సవాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎం.వేములపాడు ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ నందు వేములపాడు సెక్టార్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములపాడు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.పార్వతి బాయ్ అధ్యక్షత వహించారు. తల్లిపాలు బిడ్డకు టీకా లాంటిదని పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లులు ముర్రు పాలు తాపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేములపాడు సర్పంచ్ ఈర్ల విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ మండవ సులోచన, అంగన్వాడీ టీచర్లు ఇందిర, కల్పన, సుశీల, సుజాత, రమ, జిఎంఎస్.కె.రాధా మాధవి, వైద్యారోగ్య సిబ్బంది తల్లులు పాల్గొన్నారు.

## ఏడాది పాలన అంధకారం: తాటిపర్తి





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో బుధవారం సాయంత్రం 'బాబు షూరిటీ–మోసం గ్యారంటీ' అనే నినాదంతో చంద్రబాబు మేనిఫెస్టోను రీకాల్ చేసే కార్యక్రమం మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండ పాలెం నియోజకవర్గం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుల్లలచెరువు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దివంగత నేత పుల్లలచెరువు మండల నాయకుడు కంచర్ల వీరయ్య విగ్రహం నుంచి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సభ ప్రాంగణానికి చేరుకుని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం విస్మరించిందని గుర్తు చేశారు. ప్రతి గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి 1500 రూపాయలు ప్రతి మహిళకు ఇవ్వడానికి ఈ రాష్ట్రాన్ని అమ్మిన సరిపోవని మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి అన్నారు. మూడు వేల కోట్ల రూపాయల విలువైన భూమిని ఒక రూపాయికే విశాఖపట్టణంలో ఉర్స కంపెనీకి ఇవ్వడాన్ని రాష్ట్రాన్ని అమ్మడం కాదంటారా అని ప్రశ్నించారు .విజయవాడ నగరం నడిబొడ్డులో ఉన్న 500 కోట్ల రూపాయల విలువైన ఆర్టీసీ స్థలాన్ని లులూ కంపెనీకి 99 సంవత్సరాలకి లీజ్ రాయడాన్ని రాష్ట్రాన్ని అమ్మడం కాదంటారా అని అడిగారు.



## సేవలందించిన సిబ్బందికి ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందిని బుధవారం కంబాలదిన్నె గ్రామ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి అధ్యక్షుడు మన్నం రమణయ్య మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా పంచాయతీ ప్రజలకు మీరు అందించిన సేవలు మర్చిపోలేనివి అని అక్కడికెళ్లిన తర్వాత కూడా అదే విధంగా ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పామూరు క్లస్టర్ కన్వీనర్ గొల్ల వీరబాబు, పంచాయతీ టిడిపి కార్యదర్శి ఏలూరి నరసింహారావు, కార్యదర్శి ఇండ్ల హరి నారాయణ, మాజీ సిబ్బంది డాక్టర్ సిద్దయ్య, వెల్ఫేర్ బ్రహ్మయ్య, అగ్రికల్చర్ రమేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటరత్నం, సర్వేయర్ హేమంత్, డిజిటల్ అసిస్టెంట్ గౌస్యబేగం, రామ శారద, వీఆర్వో శ్రీనివాసులు, సర్వేయర్ నాగరాజు, వెల్ఫేర్ ఓంకారం, లైన్‌మెన్ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ప్రైవేటు బస్సు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సును ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదవశాత్తు ఢీకొట్టగా ఆర్టీసి బస్సు చిల్లచెట్లలోకి దూసుకెల్లడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటన చీరాల కారంచేడు మార్గం మధ్యలో బుధవారం ఉదయం జరిగింది. చీరాల డిపో నుండి నరసరావుపేటకు బయలుదేరిన బస్సు కారంచేడు మార్గంలోని మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ప్రైవేటు బస్సును టర్నింగ్ వద్ద ప్రమాదవశాత్తు అదుపుతప్పి రోడ్డుపక్కనే ఉన్న చెట్లలోకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో బస్సులో పలువురు ప్రయాణికులు ఉన్నారు.అయితే అపమత్తతతో డ్రైవర్ బస్సును పూర్తిగా చెట్లలోకి వెళ్లకుండా నిలిపేయటంతో తీవ్ర ప్రమాదం తప్పింది.దింతో ప్రయాణికులందరూ సుంక్షితంగా బయటపడటంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.పలువురుకి స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ సంఘటనను పరిశీలించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## మత్స్యకార గ్రామాలకు న్యాయం చేయాలంటూ వినతి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల–బాపట్ల నియోజకవర్గాల మధ్యలో ఉన్న సీ మౌత్ (సముద్రతీరం) ఆక్రమనకు గురవడంతో జీవనోపాది దెబ్బతినే అవకాశం ఉందని ఆక్రమణకు గురవుతున్న సముద్రతీరాన్ని కాపాడాలని కోరుతూ చీరాల మత్స్యకార గ్రామాల ప్రజలతో కలిసి చీరాల అభివృద్ధి సమితి నాయకులు బాపట్ల వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కు వినతిపత్రం అందజేశారు. వందేళ్లకు పైగా సహజ సిద్ధంగా ఏర్పడిన సీమౌత్ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువలో పడవలు నిలుపుదల చేసుకుంటున్నామని అయితే ఈ ప్రాంతం ఆక్రమణకు గురైతే పది గ్రామాల మధ్య కార ప్రజలు రోడ్డును పడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో శీలం రవికుమార్, ఊటుకూరు వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## తొలిగ అమ్మ పాలే బిడ్డకు రుచి: సూపర్వైజర్

కొల్లూరు, మేజర్‌న్యూస్: బిడ్డకు తొలి రుచిని పరిచయం చేసేది అమ్మ పాలేనని దోనేపూడి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు.బుధవారం ధోనేపూడి -3 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది.ఈ సమావేశంలో సూపర్వైజర్ ఫజరున్నిసా మాట్లాడుతూ తల్లిపాలు తాగే పిల్లలు తెలివిగా ఉంటారని,సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు.తల్లిపాలు పిల్లలకు గొప్ప ఔషధంగా పనిచేస్తాయని,తొలిసారి ఇచ్చే పాలలో యాంటీ బాడీలు ఎక్కువగా ఉంటాయన్నారు.తల్లిపాలు పిల్లలకు తొలి వ్యాక్సిన్ గా పనిచేస్తుందన్నారు. పిల్లలకు ఆరోగ్యం బాగుండకపోయినా తల్లిపాలు రోగ నిరోధక శక్తిగా పనిచేస్తాయన్నారు.బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ప్రసవానంతరం తల్లికి రక్తస్రావం తగ్గుతుందన్నారు.ముందుగా గ్రామంలో ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ సిబ్బంది తల్లిపాల యొక్క విశిష్టతను తెలియజేస్తూ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సౌభాగ్య లక్ష్మి,శకుంతల,ఆశా కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.



## తల్లిపాలే బిడ్డకు మేలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయని సంతరావూరు వైద్యాధికారి డాక్టర్ కె.కీర్తి సరోజ్ అన్నారు. బుధవారం మండలంలోని కడవకుదురు గ్రామంలో అంగ న్వాడీ కేంద్రం-6 నందు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతను డాక్టర్ కె.కీర్తి సరోజ్ అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ తల్లిపాలు శిశువు పెరుగుదలకు అభివృద్ధికి కీలకం అని అన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలే మొదటి వ్యాక్సిన్ అని ముఖ్యంగా బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు త్రాగించడం వలన బిడ్డ రక్షణ వ్యవస్థ మెరుగుపడుతుందని తద్వారా న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి శిశువును కాపాడుతుందని వివరించారు.ఇ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ కె.వి.ఉషా కుమారి, పంచాయితీ సెక్రటరీ పి.శ్రీనివాసరావు, కడవకుదురు జెడ్పీ హైస్కూలు ప్రధా నోపాధ్యాయుడు కుర్రా రామారావు, 104డిఇఓ పొదిలి రాఘవ, ఎమ్లహేచ్ కె.స్మైలీ, ఎఎన్‌ఎమ్ ఎమ్.కోటేశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'



చీరాల రూరల్,మేజర్‌న్యూస్: మండలంలోని బుర్లవారిపాలెం, పిట్టువారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఆధునిక విధానాలు, అధిక దిగబడులపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పి నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి ఎరువులను పంటలకు ఆయా మోతాదులో వాడాలని సూచించారు. దీనివలన ఎరువులు ఆదా అవడమే కాకుండా భూమి కూడా పాడవకుండా ఉంటుందన్నారు. అంతేకాకుండా నేలలో సేంద్రియ ఎరువులను కలియదున్నడం ద్వారా నేల భూసారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. బాస్వరం ఎరువులను పంట తొలి దశలోనే వేయాలని సూచించారు.కార్యక్రమంలో నీలిమా, పావని పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలో చీమకుర్తి మండ లంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సీడీపీవో ఇవాంజెలిన్ అధ్యక్షతన తల్లిపాల వారో త్సవాలలో భాగంగా బుధవారం చీమకుర్తిలోని విద్యానగర్, కొత్త కుమ్మరి పాలెం, బంగారమ్మ తోపు సచివాలయంలో తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గురించి చెప్పడం జరిగింది సెక్టారు సూపర్వైజర్ సి.హెచ్.శైలజ, యూపీహెచ్ డాక్టర్. ఎం.బేబీశ్రీ, అంగన్వాడి కార్యకర్తలు జిఎంఎస్‌కెలు, ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# నది ఒడిలో రహస్యం శ్రావణ మాసపు అద్భుతం..

శ్రావణ మాసం 2025 జూలై 26వ తేదీ నుంచి ప్రారంభమైంది. శివ భక్తులకు ప్రీతికరమైన మాసం. పూజ లకు, వ్రతాలకు, నోములు, శు భకార్యాలకు యోగ్యమైన కాలంగా భావిస్తారు. ఈ మాసంలో పూజలు, వ్రతాలు, ఉపవాసాలు పాటిస్తే విశేషమైన ఫలితాలు ఉంటాయని నమ్మకం.

**శ్రావణ మాసపు అద్భుతం..**

శ్రావణ మాసం అంటేనే భక్తుల శివనామస్మరణతో పులికించిపోయే మాసం. ఈ మాసంలో ప్రతి సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడు తుంటాయి. అంతటి పవిత్రమైన ఈ శ్రావణ మాసంలో జరిగిన ఒక అద్భుతాన్ని తెలుసుకున్నాం. ఇది పల్లెటూరిలో పుట్టి పెరిగిన సీత అనే అమ్మాయి కథ. సీత చిన్నతనం నుంచి శివ భక్తురాలు. రోజూ తెల్లవారుజామునే నిద్ర లేచి ఇంటికి దగ్గర్లో ప్రవహించే నదిలో స్నానం చేసి పక్కనే ఉన్న శివాలయంకి వెళ్లి శివపూజ చేయడం ఆమెకు అలవాటు. ఈక్రమంలో ఆ శివాలయం ప్రాచీనమైనది కావడంతో నెమ్మదిగా శిథిలావస్థకు చేరుకుంది.

**కథలోకి వెళ్తే..**

శ్రావణ మాసంలో ఒకరోజు శ్రావణ సోమవారం ఉదయం సీత ప్రతిరోజూ లాగే నదిలో స్నానం చేయడానికి దిగింది. ఆరోజు నది ప్రవాహ ఉధృతి కాస్త ఎక్కువగా ఉంది. స్నానం చేస్తుండగా కాలికి ఏదో గట్టిగా తగిలింది. మొదట రాయి అయ్యుంటిదిలే అనుకుంది. కానీ అది నునుపుగా తగలడంతో చేయి పెట్టి చూసింది. ఆమె చేతికి ఒక పూరతనమైన లోహపు పెట్టి తగిలింది. ఆసక్తిగా బయటకు తీసి చూస్తే దానిపై చిత్రవిచిత్రమైన బొమ్మలు, గుర్తు తెలియని భాషలో ఏదో లిపి ఉన్నాయి. ఆశ్చర్యపోయిన సీత ఆ పెట్టెను జాగ్రత్తగా ఒడ్డుకు తీసుకొచ్చింది.

అయితే ఆ పెట్టెకు తాళం లేదు. కానీ ఓపెన్ చేయడానికి రావట్లేదు. ఆ పెట్టెను ఓపెన్ చేయడానికి ఒక స్పెషల్ ప్రాసెస్ ఉందని అర్థమైంది. సీత దాన్ని జాగ్రత్తగా ఇంటికి తీసుకొచ్చి.. తాతయ్యకు చూపిం చింది. సీత వాళ్ల తాతయ్య ఆ ఊరి పెద్ద. చరిత్ర గురించి బాగా తెలిసిన వ్యక్తి. ఆయన ఆ పెట్టెను చూసి.. ఇది మన గ్రామం చరిత్రలో ఎప్పుడో కోల్పోయిన శివలింగం రక్షా పేటికలా ఉంది అని అన్నారు. ఆ గ్రామ చరిత్ర ప్రకారం కొన్ని శతాబ్దాల క్రితం ఆ గ్రామ దేవాల యంలోని శివలింగం శత్రువుల దండయాత్ర సమయంలో అపహరణకు గురైందని.. దాన్ని రక్షించుకోవడానికి ఒక రహస్య పెట్టెలో దాని పెట్టారని ఒక ఐతిహ్యం ఉందని సీతకు చెబుతాడు వాళ్ల తాతయ్య. అయితే ఆ పెట్టెను ఎలా ఓపెన్ చేయాలో ఎవరికీ తెలియదు. సీత వాళ్ల తాతయ్య తాళపత్ర గ్రంథాలను వెతికారు. గ్రామ ప్రజలంతా సీత అదృష్టాన్ని చూసి ఆశ్చర్యపోయారు. అయితే అనేక ప్రయ త్నాల తర్వాత సీత వాళ్ల తాతయ్యకు ఒక ఆధారం దొరికింది. దాని ప్రకారం.. ఈ రహస్య పెట్టెను శ్రావణ మాసంలో వచ్చే చివరి సోమవారం నదిలో స్నానం చేసి నిర్మలమైన మనస్సుతో శివుడిని ప్రార్థిస్తూ ఒక నిర్దిష్ట మంత్రాన్ని ఉచ్ఛరిస్తే ఆ పెట్టె ఓపెన్ అవుతుందని తెలిసింది.

ఇంతలోనే శ్రావణ మాసం చివరి సోమవారం రానే వచ్చింది. గ్రామ ప్రజ లందరూ ఆసక్తిగా ఎదురు చూడసాగారు. ఎప్పటిలానే ఆరోజు ఉదయం సీత నదీ స్నానం చేసి శివాలయానికి వెళ్లింది. గ్రామస్థులందరూ ఆలయం వద్ద గుమి గూడారు. సీత ఆ పెట్టెను చేతిలో పట్టుకుని వాళ్ల తాతయ్య చెప్పిన మంత్రాన్ని భక్తి శ్రద్ధలతో ఉచ్ఛరించింది. అందరూ ఆశ్చర్యకరంగా చూస్తుండగా.. ఆ పెట్టె నెమ్మదిగా తెరుచుకుంది.

**నిధి ఉంటుందని అందరి ఊహ!**

అయితే ఆ పెట్టె లోపల బంగారు ఆభ రణాలు, వజ్రాలు ఉంటాయని అందరూ ఆసక్తిగా చూశారు. కానీ అందులో అలాంటివి ఏమీ లేవు. వాటికి బదులుగా ఒక ప్రాచీన శివలింగం, అరుదైన తాళపత్ర గ్రంథాలు ఉన్నాయి. ఆ తాళపత్ర గ్రంథాల్లో ఆ గ్రామంలోని నది ఎందుకు తరచుగా వరదలకు గురువు తందో,ఆ వరదలను ఎలా నియంత్రిం చాలో తెలియజేసే రహస్యాలు ఉన్నాయి. అంతే కాకుండా ఆ గ్రామ దేవాలం శిథిలావస్థకు చేరుకోవడానికి గల కారణం, దాన్ని పునరుద్ధరించే రహస్యం కూడా అందులో ఉంది.

**గ్రామ ప్రజల్లో కొత్త ఆశ**

గ్రామానికి శివలింగం తిరిగి రావడం, తాళపత్ర గ్రంథాల్లోని రహస్యాలు వెల్లడి కావడంతో గ్రామ ప్రజలు ఆనందప డ్డారు. వారిలో కొత్త ఆశలు రేకెత్తాయి. ఆనందంతో ఆశివలింగాన్ని పునఃప్రతిష్టిం చారు. అలాగే తాళపత్ర గ్రంథాల్లోని మార్గదర్శకాల ప్రకారం నది వరదలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకు న్నారు. ఇక శివాలయాన్ని పునరుద్ధరిం చడానికి అందరూ కలిసి కట్టుగా రంగంలోకి దిగారు. ఇదంతా చూస్తుంటే సీత కనిపెట్టింది ఒక పెట్టె మాత్రమే కాదు దశాబ్దాలుగా మరుగునపడ్డ గ్రామ రహస్యాలను వెలికితీసింది. ఆమె భక్తి, నమ్మకం వల్ల గ్రామ ప్రజలందరూ కష్టాల నుంచి బయటపడ్డారు. ఆ గ్రామానికి కొత్త తేజస్సు వచ్చింది. అప్పటి నుంచి వాళ్లకి శ్రావణ మాసం కేవలం పూజలు చేసే నెల మాత్రమే కాదు అద్భుతాలకు, కొత్త ఆశలకు నెలవుగా నిలిచిపోయింది.

**ఈ కథ నుంచి మనం ఏం నేర్చుకోవాలంటే?**

నిష్కపటమైన భక్తి, నమ్మకం అద్భుతాలు సృష్టిస్తాయి. భగవంతుడిపై మనసు పెట్టి చేసే పూజలు ఎప్పటికీ నిష్ఫలం కావు. కష్ట సమయంలో కూడా ఆశను కోల్పో కుండా సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగితే శుభ ఫలితాలు కలుగుతాయి. ప్రకృతే మనకు మార్గనిర్దేశం చేస్తాయి.

## ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండాలి

### అల్లూరు ఎస్సీకాలనీ స్కూల్లో పలకలు, రాత పుస్తకాలు పంపిణీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరూ సేవ దుఃఖంతో ఉండాలని మండల విద్యాశాఖ అధికారిని టి. పద్మావతి అన్నారు. బుధవారం అల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ మోడల్ స్కూల్ ముందు విద్యార్థిని విద్యార్థులకు పలకలు రాత పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చెక్క కోటేశ్వరరావు తమ సొంత నిధులతో విద్యార్థిని విద్యార్థులకు పలకలు రాత పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. గతంలో కూడా పదవ తరగతి పరీక్షల సమయంలో కొత్తపట్నం హై స్కూల్ విద్యార్థులకు అట్టలు పెన్నులు జామెంట్రీ బాక్సులు ఉచితంగా పంపిణీ చేశారని ఎంఈఓ తెలిపారు. ఈయన గీసిన అంబేద్కర్ పొట్టి శ్రీరాములు బొమ్మలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఈ సందర్భంగా చెక్కా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో పనిచేస్తున్న కొప్పోలు హనుమంతరావు మాస్టారు కోరిక మేరకు పిల్లలకు పలకలు పంపిణీ చేశామన్నారు. నవోదయ స్కూల్ నందు సీటు సంపాదించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 1116 రూపాయలు పంపిణీ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## పొదిలి, జువ్వలేరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని పొదిలి, జువ్వలేరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

2025 క్రాప్ ఇన్సూరెన్సు తుది గడువును 31 జూలై 2025 నుండి 14 ఆగష్టు 2025 వరకు గడువు పొడిగించడం జరిగిందని చెప్పారు.ప్రస్తుత%శీ% ఖరీఫ్ సీజన్2025 లో వేసినటువంటి పంటలను తప్పనిసరిగా నమోదు చేయించు కోవాలని కోరారు.పంట ఇన్సూరెన్స్ చేయించుకునే రైతులు వ్యసాయ సహాయకులని సంప్రదించి భూమి వివరాలు ఆన్లైన్ సాగు ధ్రువీకరణ పత్రం లో నమోదు చేయించుకొని ఆ తరువాత రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి రూ.430,సజ్జ రూ.156, వరి పంటకు రూ. 860,మిరప పంటకు రూ.4500 చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించు కోవాలన్నారు.కౌలు కి సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలిపారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని సూచించారు.

కౌలు కార్డు ,ఈ పంట నమోదు చేయించుకోవడం వల్ల అతివృష్టి అనావృష్టి సమయం లలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండి%శీ%చిన పంటలను మద్దతు ధర కి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గురుబ్రహ్మం , ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గ్రేడింగ్ మహిళలకు తల్లిపాలపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని త్రోవగుంట పొగాకు గూడెంలోని గ్రేడింగ్ మహిళలకు ఫార్మశిస్టు ఎంపి రత్నం తల్లిపాలపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపు మీ బిడ్డకు మొదటి పాలు అంటే ముర్రు పాలు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. చిక్కగా, పసుపు రంగులో ఉండే ఈ ముర్రుపాలు మీ బిడ్డకు అమృతం వంటిందన్నారు. ఈ మొదటి పాలలో బలవర్ధకమైన పోషకాలు బిడ్డకు అనేక రకాలైన వ్యాధులు సోకకుండా రక్షిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు, వెంకట్రావు, సుబ్బాయమ్మ, పొగాకు గ్రేడింగ్ చేసే మహిళలు పాల్గొన్నారు.

